

జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com


## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690


సంపుటి : 4 | సంచిక : 319 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 02-06-2025 | పేజీలు : 7

# పింఛన్, రేషన్ పంపిణీపై కూటమి పాలన ప్రజలకు ఆపూర్వ అనుభవం

**అమరావతి, జూన్ 1 (జనస్వరం) :** "వలంటీర్లు లేకపోతే సేవలు సాగవు" అని ఎన్నికల ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వాపోయింది. "వారు లేకుంటే పెన్షన్లు ఇవ్వలేము, రేషన్ పంచలేము" అంటూ బెదిరించింది. కానీ ఈ మాటలన్నీ ఈ రోజు ఓటమిని తప్పించుకోలేని మిథ్యాలుగా మారాయి. వాస్తవం ఏంటంటే - వలంటీర్లను పక్కన పెట్టినప్పటికీ, పెన్షన్, రేషన్ పంపిణీ అడ్డంకుల్లేకుండా, మరింత సమర్థవంతంగా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్కరోజు కూడా పెన్షన్ పంపిణీ ఆలస్యమవ్వలేదు. వలంటీర్ల లేకుండానే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకు పెన్షన్లు తీసుకెళ్లి ఇచ్చారు. సెలవు దినమైతే ముందురోజే పంపిణీ చేయడం ద్వారా లబ్ధిదారులకు అసౌకర్యం కలగకుండా చూసారు. ఒక్క మే నెలలోనే పెన్షన్ల పంపిణీని మే 31న పూర్తి చేయడం ద్వారా 92 శాతం లబ్ధిదారులకు ఒక్కరోజులోనే అందించడం విశేషం. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను రూ. 4వేలకు పెంచడం జరిగింది. ఇది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లలో సాధించలేనిది. జగన్ హయాంలో రూ. 3వేలకు పెంచుతామన్న మాటను వెంటనే నిలబెట్టకుండా ఐదేళ్లకు ఏటా రూ. 250 చొప్పున పెంచుతూ, ఒక్కో లబ్ధిదారుడు రూ. 13,500 నష్టపోయేలా చేశారు. రేషన్ పంపిణీ విషయానికొస్తే, వైసీపీ హయాంలో 'ఇంటింటికీ పంపిణీ' పేరుతో ప్రచారం చేసినా, వాస్తవంగా బండ్లు వీధి మలుపుల దగ్గర ఆగిపోయేవి. ప్రజలను క్యూలలో నిలబెట్టి ఇబ్బందులు పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే. కానీ ఇప్పుడా దృశ్యం మారిపోయింది. డీలర్ల ద్వారా సాఫీగా రేషన్ పంపిణీ జరుగుతోంది. వైసీపీ ప్రభుత్వంలో వలంటీర్ల నియామకం రాజకీయ లబ్ధికే జరిగిందని ప్రజలు తెలుసుకున్నారు. తన పార్టీ కార్యకర్తలకే ఉపాధి కల్పించేందుకు జగన్ వలంటీర్లను ఉపయోగించుకున్నాడు. "వాళ్లంతా మనవాళ్లే" అని స్వయంగా చెప్పిన మాటలు ఇప్పటికీ వినిపిస్తున్నాయి. కానీ కూటమి ప్రభుత్వం ఎటువంటి రాజకీయ ప్రయోజనాలు లేకుండా, ఉన్న సచివాలయ సిబ్బందిని సమర్థంగా వినియోగిస్తోంది. ఇక వైసీపీ సోషల్ మీడియా బృందానికి ఇచ్చిన ఉద్యోగాల వ్యవహారం కూడా వెలుగులోకి వచ్చింది. ఫైబర్ నెట్ కార్పొరేషన్ వంటి సంస్థల ద్వారా వారికి జీతాలుగా ప్రజాధనాన్ని పంచిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఖండించారు. ఇప్పుడు ఆ వ్యవస్థలను తేలికపర్చడం వల్ల ఏటా ప్రభుత్వానికి రూ. 1,200 కోట్ల ఆదాయం కుదిరింది. జన్మభూమి కమిటీలు, డీఎస్పీ పదోన్నతులు, రేషన్, పెన్షన్ పంపిణీలపై గతంలోనూ వైసీపీ అదే నాటకాలు ఆడింది. టీడీపీపై విమర్శలు చేస్తూ నమ్మదగని ప్రచారాలు చేసింది. కానీ మళ్లీ అదే పంథాను పాటిస్తూ, "సేవలకు సమాధి కట్టేస్తున్నారు" అంటూ జగన్ మళ్లీ వాపోతున్నాడు. కానీ ప్రజలు చూసింది వాస్తవాన్ని. వలంటీర్లు లేకపోయినా సేవలు నిలిపివేయకుండా కొనసాగుతున్నాయి.



**మాట తప్పను - మడమ తిప్పను అన్నది నిజంగా ఎవరు? :**

చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న తీరు చూస్తే, 'మాట తప్పను' అన్నది జగన్‌కంటే చంద్రబాబుకే ఎక్కువగా వర్తిస్తుంది. పెన్షన్లు పెంచటం, ఇంటికే పంపటం, సచివాలయ సేవలు నిలిపివేయకుండా కొనసాగించడం అన్నీ చంద్రబాబు పాలనకు మంచి ఉదాహరణలు. ప్రజల మద్దతుతో ఏర్పడిన ఈ కూటమి ప్రభుత్వం సంక్షేమానికి నిదర్శనంగా నిలుస్తోంది. వాస్తవాలు చెప్పకపోతే ప్రజలు విశ్వసించరన్న బోధ వైసీపీకి ఆగదు. కానీ ఈసారి ప్రజలు నిజాన్ని గుర్తించారు. శబ్దాలకు మోసపోకుండా, సేవల ఆధారంగా తమ తీర్పును వెలిబుచ్చారు. ఇప్పుడు సాగుతున్న పెన్షన్, రేషన్ పంపిణీ ప్రక్రియ చూస్తే... ప్రజలు పెట్టుకున్న నమ్మకం వృథా కాకపోయిందనే స్పష్టమవుతోంది.

## శ్రీశైలంలో డ్యామేజీ ఎంతో తేలుద్దాం

- ఎల్లుండి తర్వాత రానున్న పుణే శాస్త్రవేత్తలు
- భూగర్భ జలాల వీడియోగ్రఫీ.. ఓ విశాఖ ప్రైవేటు సంస్థ కూడా..



**అమరావతి, జూన్ 1 (జనస్వరం) :** శ్రీశైలం జలాశయంలో జరిగిన మొత్తం నష్టమెంతో తేల్చడానికి రంగం సిద్ధమైంది. పుణేకు చెందిన కేంద్ర జల-విద్యుత్ పరిశోధన కేంద్రం(సీడబ్ల్యూపీఆర్ఎస్) శాస్త్రవేత్తల బృందాలు మరోసారి శ్రీశైలం వస్తున్నాయి. అత్యాధునిక కెమేరాల సాయంతో భూగర్భ జలాల్లో వీడియోలు తీయనున్నాయి. జలాశయానికి ఏర్పడిన నష్టాన్ని సమూలంగా తెలుసుకుంటే.. అవసరమైన మరమ్మతులు చేపట్టడానికి ఆస్కారం ఉంటుందని జలవనరుల శాఖ భావిస్తోంది. ఇప్పటికే అక్కడ కేంద్ర జల సంఘం, సీడబ్ల్యూపీఆర్ఎస్ బృందాలు పర్యటించి ప్లంజ్‌పూల్, యాప్రాన్, అప్రోచ్ రోడ్డు, ఎత్తిపోతల పథకంతో పాటు డ్యాం పునాదుల భద్రత కోసం ఏర్పాటు చేసిన సిలెండర్లు తదితరాలను కూలంకషంగా పరిశీలించాయి. మొత్తం 62 సిలెండర్లలో 22 దెబ్బతిన్నాయని తేల్చాయి. ప్లంజ్‌పూల్ కంటే యాప్రాన్ దెబ్బతినడం వల్లే అత్యధిక నష్టం జరుగుతుందని సీడబ్ల్యూపీఆర్ఎస్ బృందం పేర్కొంది. యాప్రాన్ ఏమేరకు దెబ్బతిందో తెలుసుకునేందుకు వీలుగా డ్రిల్లింగ్‌తో రంధ్రాలు చేయాలని, ఆ శబ్దం ద్వారా డ్యాం పటిష్ఠతను అంచనా వేయొచ్చని తెలిపింది. సీడబ్ల్యూపీఆర్ఎస్ శాస్త్రవేత్తల బృందాలు బుధవారం తర్వాత శ్రీశైలం డ్యాం పరిశీలనకు వస్తామని సమాచారం ఇచ్చాయి. వీరితోపాటు విశాఖకు చెందిన ఒక ప్రైవేటు సంస్థ కూడా అత్యాధునికమైన కెమెరాల సాయంతో అండర్‌గ్రౌండ్ వాటర్‌లో వీడియోలు తీస్తుంది. కింద పునాది భాగంలో జరిగిన నష్టాన్ని అంచనా వేస్తాయి. డ్యాం పటిష్ఠానికి ఏర్పాటు చేసిన 62 స్టీల్-కాంక్రీట్ సిలెండర్లలో 22 దెబ్బతిన్నాయి. మిగిలిన సిలెండర్లు కూడా ఏ మేరకు దెబ్బతిన్నాయో ఈ వీడియో ద్వారా తెలుసుకుంటారు. వీటిని పరిశీలించాక ఇచ్చే సమగ్ర నివేదిక ఆధారంగా మరమ్మతులు చేపట్టాలని జల వనరుల శాఖ నిర్ణయించింది.

# కొత్త జిల్లాలు.. పాత పద్ధతులు

- కొత్త జిల్లాల పేర్లను రాష్ట్రపతి ఉత్తర్వుల్లో చేర్చని కేంద్రం
- పాత జిల్లాల కేంద్రంగానే కార్యకలాపాలు...
- కొత్త జిల్లాల ప్రజలకు ఇబ్బందులు
- నియామకాలు, ప్రవేశాలు, బదిలీల్లో దక్కని లబ్ధి..
- మూడున్నరేళ్లుగా పెండింగ్



**అమరావతి, జూన్ 1 (జనస్వరం) :** గత జగన్ ప్రభుత్వం 2022 ఏప్రిల్ 3వ తేదీన కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. లోక్‌సభ స్థానాలను ప్రామాణికంగా తీసుకొని 13గా ఉన్న ఉమ్మడి జిల్లాలను పునర్‌వ్యవస్థీకరించి 26గా విభజించింది. ఇందులో కొన్ని జిల్లాలు, వాటి కేంద్రాలు, రెవెన్యూ డివిజన్ ల ఏర్పాటు పూర్తిగా వైసీపీ రాజకీయ ప్రయోజనాల కోసమే జరిగిందన్న విమర్శలు, ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలను ఏర్పాటు చేసిన తర్వాత వాటిని 1975 నాటి రాష్ట్రపతి ఉత్తర్వుల్లో చేర్చాలి. రాష్ట్ర విభజన సమయంలో 2014 నాటికి ఏపీకి 13 జిల్లాలున్నాయి. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను ఆ మేరకు సవరించారు. ఇప్పుడు ఈ ఉత్తర్వు ఆధారంగానే ఉద్యోగ నియామకాలు, బదిలీలు, విశ్వవిద్యాలయ ప్రవేశాలు, ఇతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. అంటే, ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగానే అన్నీ అమలవుతున్నాయి. జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ చేసి మొత్తం 26 ఏర్పాటు చేసినప్పుడు ఆ విషయాన్ని తిరిగి రాష్ట్రపతి ఉత్తర్వుల్లో చేర్చాలి. దీనికోసం జగన్ ప్రభుత్వం కేంద్రానికి లేఖరాయాల్సిఉంది. అదేమిటోగానీ, జగన్‌కు కరోనా సమయంలో ఎన్నికల నిర్వహణపై ఉన్న శ్రద్ధ జిల్లాల ఏర్పాటుకు కేంద్రం నుంచి ఆమోదం తెచ్చుకునే విషయంలో లేకుండాపోయింది. కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన 18నెలల తర్వాత అంటే, 2023 నవంబరులో రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ కోరుతూ కేంద్ర హోమ్‌శాఖకు లేఖ రాశారు. 2024 జనవరిలో మరోసారి లేఖ రాశారు. అప్పటికే ఎన్నికల వాతావరణం వచ్చేసింది. కేంద్రం వద్ద నాడు జగన్ తనకున్న ప్రాబల్యాన్ని ఉపయోగించి ఈ విషయంలో సానుకూల నిర్ణయం పొందలేకపోయారు.


**ఆ ఉత్తర్వును సవరించండి ప్లీజ్ :**

కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఉపాధ్యాయ నియామకాల కసరత్తు మొద లుపెట్టింది, కొత్త జిల్లాల ఆధారంగానే నియామకాలు చేపట్టాలని ప్రయత్నించగా, రాష్ట్రపతి ఉత్తర్వులు ఇంకా సవరణ కాలేదని, పెండింగ్‌లోనే ఉందని తెలిసింది. దీంతో వెంటనే కొత్త జిల్లాల అంశాన్ని రాష్ట్రపతి ఉత్తర్వుల్లో చేర్చాలని కోరుతూ 2024 సెప్టెంబరులో కేంద్రానికి ప్రభుత్వం లేఖ రాసింది. ఈ లేఖను పరిగణనలోకి తీసుకొని కేంద్రం అదేనెల 25న ఒకసారి, అక్టోబరులో మరోసారి ఏపీ సర్కారుకు లేఖలు రాసింది. కొత్త జిల్లాల ఏర్పాటు అంశంపై పలు సందేహాలు లేవనెత్తి వివరణలు కోరింది. వెంటనే రాష్ట్ర సర్కారు గత అక్టోబరు 24న, ఈ ఏడాది ఫిబ్రవరి 10న లిఖితపూర్వక వివరణలు పంపించింది. దీనిపై కేంద్ర హోమ్‌శాఖ స్పందించలేదు. రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ ఫైలు ఇంకా కేంద్ర హోమ్‌శాఖ పరిశీలనలోనే పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో సీఎస్ కె .విజయానంద్ ఇదే విషయాన్ని గుర్తుచేస్తూ, 'ఇంకెప్పుడు సమస్యను పరిష్కరిస్తా'రంటూ గత గురువారం కేంద్ర హోమ్‌శాఖ కార్యదర్శికి లేఖరాశారు. "మీరు అడిగిన అనేక సందేహాలకు సవివరమైన వివరణలు ఇచ్చాం. ఎలాంటి తప్పుడు అవగాహనకు వీలులేకుండా ఉండేలా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (ఉద్యోగుల స్థానికత, నియామకాలు) ఆర్డర్ 2025 ముసాయిదాను మీకు పంపించాం. కాబట్టి వీలైనంత త్వరగా దాన్ని ఆమోదించి గజిట్ ఆఫ్ ఇండియాలో ప్రచురించగలరు. ఆ సమాచారం మాకు వెంటనే అందించగలరు" అని సీఎస్ ఆ లేఖలో కోరారు.

**బదిలీల నుంచి స్థానికత దాకా.. సమస్యలే :**

కేంద్రం సకాలంలో కొత్త జిల్లాల ఏర్పాటు అంశాన్ని రాష్ట్రపతి ఉత్తర్వుల్లో చేర్చకపోవడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడి మూడేళ్లు దాటినా ఇంకా ఉద్యోగుల విభజన జరగలేదు. ఉద్యోగుల స్థానికత ఏమిటో సర్కారు తేల్చలేకపోయింది. 2022లో ఉద్యోగుల సర్దుబాటు ఉత్తర్వులే అమల్లో ఉన్నాయి. ఫలితంగా బదిలీల సమస్య జటిలమవుతోంది. కొత్త జిల్లాల ఉద్యోగులు తమ సొంత ప్రాంతంలో బదిలీ పొందలేకపోతున్నారు. ఉద్యోగ నియామకాల్లో స్థానికతా అంశం తీవ్రంగా ఉంది. పాత జిల్లాల కేంద్రంగానే ఉద్యోగ నియామక నోటిఫికేషన్లు ఇవ్వాల్సి వస్తోంది. దీంతో నియామకాలు అదే ప్రాతిపదికన చేపడితే, ఇక కొత్త జిల్లాల ఏర్పాటువల్ల కలిగే ప్రయోజనం ఏమీ దక్కే అవకాశం లేదు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 02 జూన్ 2025,

తిథి : శుద్ధ సప్తమి (రా.08:38 వ.కు),

నక్షత్రం : మఖ (రా.10:58 వ.కు),

బ్రహ్మ ముహూర్తం : తె.04:01 నుండి తె.04:49,

రాహుకాలం : ఉ.07:15 నుండి ఉ.08:52,

యమగండం : ఉ.10:28 నుండి మ.12:05,

వర్జ్యకాలం : ఉ.10:13 మ.12:05

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 02 జూన్ 2025,

ఫజర్ : తెల్లవారుజామున గం. 04:30

సూర్యోదయం : ఉదయం గం. 05:49

జొహర్ : మధ్యాహ్నం గం. 12:18

అసర్ : సాయంత్రం గం. 03:41

మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:47

ఇష : రాత్రి గం. 08:06





జన స్వరం

విలేకరులు కావలెను

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్

ఫోన్ నెం : 7013030690

మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# అడగకుండా వరం ఇచ్చిన బాబు


చంద్రబాబు ఎపుడూ అభివృద్ధి మంత్రమే జపిస్తారు. కానీ ఈసారి మాత్రం ఆయన రూట్ మార్చారు. సంక్షేమానికి కూడా బ్రాండ్ అంబాసిడార్ కావాలని చూస్తున్నారు. ఆయన ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సామాజిక పెన్షన్లు ఏకంగా వేయి రూపాయలు ఒకేసారి పెంచడం అన్నది చిన్న విషయం కాదు. పైగా 2024 ఏప్రిల్ నుంచి బకాయిలతో ఆయన చెల్లించారు.

ఇది ఇంకా గ్రేట్ అని ఇప్పటికీ అంటారు. ఇక ఠంచనుగా ప్రతీ నెలా ఒకటవ తేదీకి పెన్షన్ వారి ఇళ్లకు వెళ్ళి ఇచ్చే విధంగా సచివాలయ సిబ్బంది సేవలను ఉపయోగించుకుంటూ బాబు రికార్డు టైం లో పంపిణీ చేస్తున్నారు. అలాగే ఒకటవ తేదీ ఆదివారం పడితే ముందు రోజునే పెన్షన్ ఇవ్వడం ద్వారా సామాజిక పెన్షన్ల విషయంలో తన నిబద్ధతను ఆయన చాలా గట్టిగానే చాటుకుంటున్నారు.

ఇక ఏపీలో చూస్తే మొత్తం 64 లక్షల మందికి పెన్షన్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2 వేల 717 కోట్ల రూపాయలు విడుదల చేసింది. అంతే కాదు సీఎం చంద్రబాబు నుంచి మంత్రుల దాకా అందరూ ఇంటింటికీ వెళ్లి మరీ పెన్షన్ ఇచ్చారు.

చంద్రబాబు అయితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముమ్మిడివరం నియోజకవర్గంలోని చెయ్యేరు గున్నేపల్లిలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మహిళలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సభలో మాట్లాడుతూ ఎవరూ కోరకుండానే ఒక వరం ఇచ్చేశారు.

తనకు ఏ మాత్రం అవకాశం ఉన్నా సామాజిక పెన్షన్ మొత్తాన్ని మరింత పెంచుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే అత్యధికంగా ఫించను మొత్తాన్ని అందిస్తున్నది ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని గుర్తు చేశారు. పేదలకు



అండగా నిలవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని చంద్రబాబు చెప్పారు.

ఏపీలో సామాజిక పెన్షన్లను ఒకేసారి 75 రూపాయల నుంచి

## ఎడిటోరియల్

200 రూపాయలకు పెంచిన ఘనత తనదే అన్నారు. ఆ తరువాత వాటిని 2000 రూపాయలు చేశామని చెప్పారు. ఇపుడు నాలుగు వేల రూపాయలుగా ఉన్న పెన్షన్లను భగవంతుడు కరుణిస్తే మరింతగా పెంచుతామని ఒక భారీ హామీని బాబు ఇచ్చారు.

బాబు ఇలా అన్నారంటే కచ్చితంగా చేస్తారు. అది ఇవాళా రేపో కాకపోవచ్చు కానీ 2029 ఎన్నికల ముందు కచ్చితంగా పెన్షన్ అయిదు వేల రూపాయలు చేసి ఆయన జనం వద్దకు వెళ్తారని అంటున్నారు. దాంతో పెన్షన్లు జగన్ పెంచుతామని హామీ ఇచ్చే చాన్స్ లేకుండా ఇప్పటి నుంచే ముందర కాళ్ళకు బంధం వేశారు అని అంటున్నారు. ఇక జగన్ అయితే ఆరు వేల రూపాయలు అని చెప్పాలి. అది మరీ ఎక్కువగా ఉంటుంది. పైగా ఆర్ధికంగా ఇబ్బంది అవుతుంది. సో బాబు అయిదు వేల రూపాయల పెన్షన్ అమలు చేసి ఎన్నికలకు వెళ్ళేట్లుగా ఉన్నారని అంటున్నారు. మొత్తానికి బాబు సామాజిక పెన్షనర్ల విషయంలో దేవుడిగా కనిపిస్తున్నారు.



జమ్ము సాయి కల్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.

## రేషన్ డిపో పునఃప్రారంభం

- మైలవరం నియోజకవర్గంలో ప్రారంభమైన రేషన్ పంపిణీ
- హాజరైన స్థానిక జనసేన పార్టీ ఇంచార్జీ, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ



**మైలవరం, జూన్ 1 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** నియోజకవర్గంలోని రేషన్ డిపోను పునఃప్రారంభిస్తూ ఆదివారం స్థానికంగా రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం ఇంచార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్ మోహన్ రావు (గాంధీ) పాల్గొని రేషన్ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి నాణ్యమైన రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలి. నేడు మైలవరం నియోజకవర్గంలో డిపో పునఃప్రారంభమవటం పట్ల సంతోషంగా ఉంది. స్థానిక ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలు తమ సందేహాలు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది. రేషన్ పంపిణీ పునఃప్రారంభం సందర్భంగా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు కలిగిన అసౌకర్యాలు తొలగిస్తూ సేవల మరింత సమర్థత కోసం అధికారులు కృషి చేస్తామని అధికారులు తెలిపారు.

## 35వ డివిజన్‌లో నూతన రేషన్ షాపు ప్రారంభం




**విజయవాడ, జూన్ 1 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** నగరంలోని 35వ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపు ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ నేత నందకుమారి, జనసేన పార్టీ 35వ డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్ రాజ్, స్టోర్ యజమానురాలు ఆర్.నాగలక్ష్మి, బీజేపీ సమన్వయకర్త లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ రాజు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు సకాలంలో నాణ్యమైన నిత్యావసర సరుకులను అందించేందుకు ఈ రేషన్ షాపు ఉపయుక్తంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ స్టార్ షాపు ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. ప్రారంభ కార్యక్రమానికి పలువురు స్థానికులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరై రేషన్ డిపో ప్రారంభానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతి నిధులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనపల్లె 30వ వార్డ్‌లో రేషన్ షాపు పునఃప్రారంభం

**ప్రారంభోత్సవానికి హాజరైన రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ దారం అనిత**




**మదనపల్లె, జూన్ 1 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 1 నుంచి చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మదనపల్లె మున్సిపాలిటీ 30వ వార్డులోని ఎఫ్.పీ షాప్ నెం-50ను అధికారికంగా పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ దారం అనిత ముఖ్య అతిథిగా పాల్గొని రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పేద కుటుంబాలకు ఈ విధంగా నిత్యావసర వస్తువులను సులభంగా అందించేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో మదనపల్లె మున్సిపాలిటీ 30వ వార్డ్ టీడీపీ ఇంచార్జి దుబ్బిగాళ్ల భాస్కర్, మైనారిటీ పట్టణ కార్యదర్శి కూర్పల్లి మస్తాన్, నాయకులు మార్పూరి మల్లికార్జున నాయుడు, బాబు, శీనా, ప్రకాశ్ పాల్గొన్నారు. అలాగే ఎఫ్.పీ షాప్ డీలర్ సుమతి ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటివి నిరంతరం కొనసాగాలని అభిప్రాయపడ్డారు.

## రేషన్ మాఫియాను కూకటి వేళ్ళతో పెకలించేద్దాం

- పేదల బియ్యాన్ని అమ్మినా... కొన్నా నేరమే
- డిపో దారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా ఉండాలి
- ప్రజలకు మంచినీరు... కూర్చోటానికి కుర్చీలు ఏర్పాటు చేయాలి
- ఆకలిలేని ఆరోగ్యకరమైన సమాజమే కూటమి లక్ష్యం
- ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు
- శ్రీనివాసరావుతోటలోని పలు డిపోల్లో బియ్యం పంపిణీని ప్రారంభించి, స్వీట్లు పంచిపెట్టిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు, జూన్ 1 (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదల బియ్యాన్ని దళారుల ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తూ రేషన్ మాఫియా వేల కోట్లు దోచుకుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. రేషన్ మాఫియాను కూకటి వేళ్ళతో పెకలించేందుకే కూటమి ప్రభుత్వం రేషన్ పంపిణీలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. ఆదివారం శ్రీనివాసరావుతోటలోని పలు డిపోల్లో సరుకుల పంపిణీని అయన ప్రారంభించారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆకలి లేని ఆరోగ్యకరమైన సమాజమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఇంటింటికి రేషన్ సరఫరా పేరుతో గత ప్రభుత్వం కోట్ల రూపాయలు దోచుకున్న విషయం ప్రజలందరికి తెలిసిందేనన్నారు. ఎండీయూ వాహనాలను అడ్డుపెట్టుకొని రేషన్ మాఫియా రెచ్చిపోయిందన్నారు. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం పేదల బియ్యం అక్రమరవాణాకు అడ్డుకట్ట వేసిందన్నారు. రేషన్ బియ్యం పై ప్రజల్లో కూడా మరింత అవగాహన తీసుకురావాలని, బియ్యం అమ్మినా, కొన్నా నేరమేనన్న విషయాన్ని బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే క్రమంలో డిపో దారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని, డిపోల దగ్గర మంచినీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. డిపోల దగ్గరే రేషన్ సరఫరాను పునః ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మెహబుబ్ బాషా, వడ్డే సుబ్బారావు, స్టూడియో బాలాజీ, నండూరి స్వామి, కోలా అంజి, వెంకటరమణ, మల్లేశ్వరి, మాధవి, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో రెండు రేషన్ డిపోలు ప్రారంభం

**పక్కదారి తప్పకుండా పంపిణీకి కూటమి ప్రభుత్వ కృషి**



**ఏలూరు, జూన్ 1 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** రాష్ట్రవ్యాప్తంగా రేషన్ సరుకుల పంపిణీకి సంబంధించి రేషన్ డిపోలను మళ్లీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో, ఏలూరు నగరంలోనూ రెండు రేషన్ డిపోలు ఆదివారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఏలూరు వెంకటాపురం పంచాయతీ పరిధిలోని 5వ డివిజన్ శ్రీరామనగర్ కాలనీలోని షాప్ నెం.136, 4వ డివిజన్ చెంచులకాలనీలోని షాప్ నెం.155లను ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ, "జూన్ 1వ తేదీ నుంచి ప్రతి నెలా 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మళ్లీ సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయి. వికలాంగులు, 65 ఏళ్లు పైబడిన వారికి ఇంటికే సరుకులు చేర్చే ఏర్పాటు కూడా ఉంది" అని తెలిపారు. గత వైసీపీ పాలనలో రేషన్ సరుకులు దళారుల చేతుల్లోకి వెళ్లి ప్రజల హక్కులను దోచేసిన తీరును విమర్శించిన ఆయన, "రేషన్ వాహనాల పేరుతో కోట్లాది ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. అసలు వాహనాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది" అని చెప్పారు. ప్రజల వద్ద నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సహించబోమని హెచ్చరిస్తూ, అన్ని రేషన్ షాపులపై రెవెన్యూ అధికారుల నేరుగా పర్యవేక్షణ ఉండబోతోందని తెలిపారు. డీలర్లు పూర్తి బాధ్యతతో పని చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు యర్రా లక్ష్మీ, పసుపులేటి మధుసూదనరావు, పలువురు ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసరాలు అందించడమే లక్ష్యం

**గుండ్లపల్లి ఎన్డీఏ కూటమి నాయకులు**



**గుండ్లపల్లి (నకరికల్లు), జూన్ 1 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదల సంక్షేమమే ప్రధాన ఉద్దేశంగా నిత్యావసర సరుకుల పంపిణీ ప్రారంభమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర ఆదేశాల మేరకు నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలోని అన్ని రేషన్ షాపుల్లో ఈరోజు రేషన్ సరుకుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్డీఏ నాయకులు మాట్లాడుతూ, జూన్ 1వ తేదీ నుంచి ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ సరుకులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. "ఇకపై రోజువారీ కూలీలు తమ పని వదిలి గంటల తరబడి బండ్ల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు. ఎప్పుడు అవసరమైతే అప్పుడు వచ్చి రేషన్ తీసుకునే అవకాశం ఉంది" అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రజా పంపిణీ పథకం కింద రేషన్ పంపిణీ చేయడంతో పాటు, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ బత్తుల అప్పారావు, జనసేన పార్టీ నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగూర్ వలి పాల్గొన్నారు. అలాగే ఇతర నాయకులు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బత్తుల జానకిరామయ్య, గుండ్లపల్లి టీడీపీ ఉపాధ్యక్షుడు చికిలి ఎర్ర జానయ్య, మండల మాజీ అధ్యక్షులు షేక్ ఫకీర్ అహ్మద్, గ్రామ మాజీ అధ్యక్షులు కరాలపాటి వలి, బండా సుభాని, బండా జైనుల, గ్రామ ప్రాథమిక పాఠశాల చైర్మన్ చిక్కిలి చిన్న మీరా, డీలర్లు చిక్కిలి జాన్ సైదా, తీగ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ ప్రజలు ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సరుకుల పంపిణీ క్రమము, పారదర్శకంగా ఉండాలని నాయకులు సూచించారు.

# మాదక ద్రవ్యాలను అరికట్టడం అందరి బాధ్యత

- డ్రగ్స్ వద్దు..ఆరోగ్యమే ముద్దు
- నో డ్రగ్స్.. నో టెన్షన్స్
- మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని1972, 14446 టోల్ ఫ్రీ నెంబర్లకు అందించాలి



**ఏలూరు, జూన్ 1 (జనస్వరం) :** నషాముక్త్ భారత్ అభియాన్, అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా విభిన్న ప్రతిభావంతుల శాఖ, పోలీస్, ఎక్సైజ్, ఈగిల్ టీమ్, వైద్య ఆరోగ్య శాఖ, సంయుక్త ఆధ్వర్యంలో వట్లూరు సర్. సి.ఆర్.ఆర్. మహిళా కళాశాల నుండి ఇండోర్ స్టేడియం వరకు నిర్వహించిన 5కె వాక్ థాన్‌ను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. వాక్ థాన్‌లో సుమారు 600 మందికి పైగా వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు, క్రీడాకారులు, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నియంత్రణ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. పొగాకు రహిత సమాజానికి కృషి చేద్దామని ఏర్పాటు చేసిన సిగ్నేచర్ బోర్డుపై జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సంతకాలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు 1972 స్టేట్ టోల్ ఫ్రీ నెంబరు, నేషనల్ టోల్ ఫ్రీనెంబరు 14446 లకు అందించాలని కోరారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన వారిని ఆ మహమ్మారి వ్యవసనాల నుండి బయట పడేసేందుకు డి ఎడిక్షన్ కేంద్రాలు కూడా నిర్వహించబడుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, జిల్లాలో యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలలో మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు. జూన్, 26వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం నివారణ దినోత్సవం సందర్భంగా జూన్, 1వ తేదీ నుండి జూన్, 26వ తేదీ వరకు మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం నివారణ దినోత్సవం సందర్భంగా పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టాలని, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు రవాణా చేసే వారిపై కఠినమైన శిక్షలు పడేలా కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని, ప్రజలను ప్రధాన భాగస్వాములను చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు గురించి అవగాహన కల్పించుకుని దానిని ఇతరులకు తెలియజేయాలని సూచించారు. ఈ నెల 26 వరకు నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థి దశలో అవగాహన కల్పించాలన్నారు. తమ నియోజకవర్గ పరిధిలో ఉన్న విద్యాసంస్థల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను విక్రయించిన వారికి, వినియోగించిన వారికి ప్రత్యేక సెక్షన్‌ల ద్వారా శిక్షలు ఉంటాయనే విషయాన్ని పోలీస్, సంబంధిత శాఖలు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గంజాయి సరఫరాను నియంత్రించేందుకు ఎక్సైజ్, పోలీస్ తదితర శాఖలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2019 నుండి 2024 వరకు గంజాయి, డ్రగ్స్‌కు అడ్డుకట్ట వేయకపోగా రాష్ట్రాన్ని డ్రగ్స్ కేంద్రంగా మార్చారన్నారు. రాబోయే రోజుల్లో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అధికారం చేపట్టిన 45 రోజుల్లో అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు.

**వాక్‌థాన్‌లో ప్రతిభ కనపరిచిన వారికి మెడల్స్ బహుకరణ..**

వాక్ థాన్ కార్యక్రమంలో అత్యంత ప్రతిభ కనపరిచిన 5 మంది పురుషులకు, 5 మంది మహిళలకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మెడల్స్ బహూకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ నక్కా సూర్యచంద్రరావుకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మెడల్ బహూకరించారు. దీనితోపాటు పురుషుల విభాగంలో ఎం.సిహెచ్ రాజు, ఎస్.భార్గవ్, డి.నరేంద్ర బాబు, ఎక్సైజ్ శాఖకు చెందిన డి.శ్రీనివాసు, జి.ఎస్.కె. ధనరాజులకు, మహిళల విభాగంలో కె.పి.డి.టి.స్కూల్‌కు చెందిన విద్యార్థినీలు జి.భవ్య వర్షిణి, సిహెచ్. లావణ్య, సెయింట్ థెరిస్సాకు చెందిన యం.జాహ్నవి ప్రియ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సిహెచ్.సూర్యచక్రవేణి, వి.మల్లికలకు కలెక్టర్ మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎం.ముక్కంటి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య, డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివ రామ్మూర్తి, డిఎస్డిఓ శ్రీనివాసరావు, విభిన్న ప్రతిభవంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ కుమార్, మున్సిపల్ కమీషనరు ఎ.భానుప్రతాప్, ఎ.ఆర్ డిఎస్పీ శేఖర్, డిఇఓ ఎం.వెంకటలక్ష్మమ్మ, ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనరు పాండు రంగారావు, డీసీపీఓ సూర్యచక్రవేణి, ఎన్‌సీసీ కమాండెంట్ ప్రదీప్ యాదవ్, రెడ్ క్రాస్ ప్రతినిధులు మేతర అజయ్ బాబు, ఎన్‌సీసీ విద్యార్థులు, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో కోడెల మృత్యుఘోష

**జాతీయ జంతు సంరక్షణ బోర్డులో పిటిషన్, ఎండోమెంట్ శాఖపై తీవ్ర ఆరోపణలు**

**హైదరాబాద్, జూన్ 1 (జనస్వరం) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రసిద్ధ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కోడెల అక్రమ తరలింపు, సరైన సంరక్షణ లేకపోవడం, వాటి మరణాలతో జంతు సంక్షేమం తీవ్రంగా దెబ్బతింటోందని ఆరోపిస్తూ జాతీయ జంతు సంరక్షణ బోర్డులో కీలకమైన పిటిషన్ దాఖలైంది. హర్యానాలో ఉన్న జాతీయ జంతు సంరక్షణ బోర్డు వద్ద ఈ పిటిషన్‌ను ప్రముఖ న్యాయవాది రామారావు ఇమ్మానేని నేరుగా దాఖలు చేశారు. ఈ పిటిషన్ 17-1847/2025-26/గ్రీవెన్స్ నంబరుతో నమోదు అయింది. వేములవాడ ఆలయంలో భక్తులు మొక్కుగా సమర్పించిన కోడెలను సరైన రీతిలో చూసుకోకుండా వాటిని గోశాలలో కిక్కిరిసిపోయేలా ఉంచడం, చాలావరకు వాటికి పోషణ, నీరు, వైద్య సేవలు లేకపోవడం వల్ల కోడెలు అధిక సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయని ఆరోపించారు. అంతేకాక, కొన్ని కోడెలను ఎలాంటి లెక్కలు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారని, వాటి లెక్కలు ఎక్కడికెళ్లాయని ఎవరూ చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆలయ నిర్వహణ బాధ్యత వహిస్తున్న ఎండోమెంట్ శాఖను తీవ్రంగా తప్పుపడుతూ, కోడెల మరణాలకు అదే శాఖ బాధ్యత వహించాలంటూ పిటిషన్‌లో న్యాయవాది స్పష్టం చేశారు. ఇటీవల గోశాలలో పరిస్థితి విషమంగా ఉండటంతో పాటు, కొన్నిచోట్ల బక్కగా, శరీరం కుంగిపోయిన కోడెలు కాళ్లు మోపలేని స్థితిలో కనిపిస్తున్నాయని, కొన్ని మరణించిపోవడమే కాకుండా వాటి శవాలను బయట పడేసే దృశ్యాలు సైతం వెలుగులోకి వచ్చాయని స్థానికులు చెబుతున్నారు. గతంలో భక్తులు ఎంతో శ్రద్ధతో సమర్పించిన కోడెలను దేవాలయ సన్నిధిలోనే కాపాడాలని కోరుకుంటుంటే, ఇప్పుడు వాటి పరిస్థితి దయనీయంగా మారిందని పలువురు హిందూ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో న్యాయవాది రామారావు జాతీయ జంతు సంరక్షణ బోర్డుకు ఇచ్చిన వినతిలో, కోడెల లెక్కలను ఆడిట్ చేయాలని, అక్రమంగా తరలించిన కోడెలపై విచారణ జరిపించాలని, గోశాలల్లో పరిస్థితులను మెరుగుపరచాలని, కొత్త గోశాలల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, అలాగే కోడెల మరణాలపై ప్రత్యేకంగా నివేదిక రూపొందించాలని కోరారు. వేములవాడ ఆలయ పరిపాలనపై విభాగాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, హిందూ భక్తుల మనోభావాలు తుడిచిపెట్టే విధంగా వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. వేములవాడ ఆలయం తెలంగాణలో అత్యంత ప్రాచీనమైన ఆలయాల్లో ఒకటిగా ఉన్నది. ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు మొక్కుబడి కోడెలను సమర్పించే ఈ ఆలయంలో, కోడెల పరిస్థితి దయనీయంగా మారడం వల్ల హిందూ సమాజంలో గాఢమైన ఆవేదన నెలకొంది. న్యాయవాది రామారావుకలెక్టర్ సందీప్ కుమార్ జా పై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన నిర్లక్ష్యం వల్లే ఆలయంలో జంతు సంక్షేమం తుడిచిపెట్టబడిందని పేర్కొన్నారు. పిటిషన్‌పై జాతీయ బోర్డు త్వరలో విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. దీనిపై ఎండోమెంట్ శాఖ నుండి ఇంకా స్పందన రాలేదు. ఇప్పటికైనా ఆలయాల పరిపాలనలో పారదర్శకత, జంతు సంక్షేమానికి పెద్దపీట వేయాలని, హిందూ ఆధ్యాత్మిక ఆచారాల పట్ల గౌరవం కలిగిన విధంగా ప్రభుత్వ శాఖలు వ్యవహరించాలని భక్తులు కోరుతున్నారు. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో ఈ అంశం దృష్టిపెట్టించే అవకాశముండగా, అధికారుల జవాబుదారీతనం కూడా పెరిగే అవకాశముంది.

## నేడు గో రక్షణ కోసం చలో ఓల్డ్ సిటీ

**విశ్వహిందూ పరిషత్**

**హైదరాబాద్, జూన్ 1 (జనస్వరం) :** రాష్ట్రంలో గో హత్యను నిషేధించే చట్టాలు ఉన్నప్పటికీ, భాగ్యనగరంలోని పాతబస్తీలో గోవులను చట్ట విరుద్ధంగా తరలించి డంప్ చేసి ఉంచడాన్ని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా తప్పుబట్టింది. ఈ నేపథ్యంలో 'ఆపరేషన్ గోమాత – చలో ఓల్డ్ సిటీ' పేరుతో సోమవారం, జూన్ 2న విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, గో ప్రేమికులు, హిందూ సంఘాల నాయకులు కలిసి పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, గోరక్ష విభాగం రాష్ట్ర సహ ప్రముఖ్ రమేష్, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు ఆదివారం తెలిపారు. ఉదయం 9 గంటలకు కోటి వద్ద ఉన్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో హాజరవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అక్కడి నుంచి పాతబస్తీ వైపు బయలుదేరి, అక్కడ అక్రమంగా ఉంచిన గోవులను విడిపించి గోశాలలకు తరలించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చెక్‌పోస్టులు ఉన్నా గోవులు భాగ్యనగరంలోని పాతబస్తీకి ఎలా వచ్చాయో ప్రభుత్వం, పోలీసులు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్టాలను అతిక్రమిస్తూ గోవులను తరలించే గో హంతకులపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేసిన వారు, గో రక్షణ పేరుతో పనిచేస్తున్న తమ కార్యకర్తలను బెదిరించకూడదని పోలీసు ఉన్నతాధికారులకు హెచ్చరించారు. "నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు" అంటూ డీజీపీ చేసిన ప్రకటనకు తమ మద్దతు ఉంటుందని, కానీ ఆ నిబంధనలు గో హంతకులకు వర్తించాలే తప్ప గోరక్షకులపై పెట్టకూడదని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించి గోవులను స్మగ్లింగ్ చేస్తున్నవారు లేగదూడల నోళ్లకు ప్లాస్టర్ వేసి, ఖరీదైన కార్లలో తరలిస్తున్నారని తెలిపారు. ఈ విషయాలపై పోలీసులకు సమాచారం ఇచ్చినా సరైన చర్యలు తీసుకోవడం లేదని, కొందరు అధికారులు సమాచారం ఇచ్చిన వారికి ఎవరూ మీరు చెప్పడానికి? అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. హిందువుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో ప్రభుత్వం పటిష్టంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బక్రీద్ సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే వేలాది గోవులను భాగ్యనగరంలోని పాతబస్తీలో బంధించినట్టు తమకు సమాచారం ఉందని తెలిపారు. జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన హోల్డింగ్ పాయింట్లలో ఇప్పటి వరకు ఎన్ని గోమాతలను పట్టుకున్నారు, అవి ఎక్కడ ఉంచారన్న విషయాలను బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. కోతకు సిద్ధంగా ఉంచిన గోవులను విడిపించి ఆయా గోశాలలకు తరలించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. "మేము ఎప్పుడూ చట్టాన్ని అతిక్రమించము. చట్ట పరిధిలోనే గో రక్షణ కొనసాగిస్తాము. కానీ గో హంతకులు చట్టాన్ని విస్మరించి పోలీసుల కళ్ళుగప్పి గోవులను అక్రమంగా తరలిస్తున్నారు. ఇది హిందూ సమాజానికి మానసికంగా తీవ్ర ఆవేదన కలిగిస్తున్న అంశం" అని వారు వివరించారు. "ఆపరేషన్ గోమాత – చలో ఓల్డ్ సిటీ" కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని హిందూ బంధువులు, గో భక్తులు భారీగా హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేయాలని పిలుపునిచ్చారు.

## ఏటుకూరులో నూతన రేషన్ దుకాణం ప్రారంభం



**గుంటూరు, జూన్ 1 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** నగరంలోని 16వ డివిజన్ పరిధిలోని ఏటుకూరులో 222 నెంబర్ గల రేషన్ దుకాణాన్ని జనసేన పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, స్థానిక కార్పొరేటర్ దాసరి లక్ష్మి దుర్గ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ షాపును గుంటూరు జిల్లా రేషన్ షాపు అసోసియేషన్ అధ్యక్షుడు ఆదిమూలం వెంకట రంగారావు నిర్వహించనున్నారు. ఆయన గత 40 ఏళ్లుగా ఈ సేవలలో కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఉప్పు వెంకటరత్తయ్య మాట్లాడుతూ, "గత ప్రభుత్వం రేషన్ షాపులకు బదులుగా రేషన్ వాహనాలు ప్రవేశపెట్టి ప్రజలను ఎర్రటి ఎండలో క్యూ లైన్లలో నిలబడేలా చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మళ్లీ రేషన్ షాపులను పునరుద్ధరించడం అభినందనీయం" అని పేర్కొన్నారు. కార్పొరేటర్ దాసరి లక్ష్మి దుర్గ మాట్లాడుతూ, "ప్రతి నెలా 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు రేషన్ అందించే విధంగా షాపులు పని చేయనున్నాయి" అని తెలిపారు. షాపు నిర్వాహకుడు వెంకట రంగారావు మాట్లాడుతూ, "ప్రతి రేషన్ కార్డు దారుడు ఈ సేవను వినియోగించుకోవాలి. బోర్డుపై రేట్ల పట్టికను కూడా అందుబాటులో ఉంచాం" అని పేర్కొన్నారు. జనసేన నాయకుడు దేగల ఉదయ్ మాట్లాడుతూ, "ఇప్పుడిప్పుడే ప్రభుత్వం తిరిగి పాత విధానాన్ని అమలు చేయడం వల్ల ప్రజలు ఇబ్బందుల నుంచి విముక్తి పొందుతున్నారు" అని ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు యు.మార్కండేయులు మాట్లాడుతూ, "రేషన్ కార్డుల కొత్తగా పొందడం, మార్పులు చేర్పులు చేసుకోవడం వంటి అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన నాయకులు యస్. శ్రీనివాసరావు, డి. వాసు, యు. అంకమ్మరావు, డి. కోటేశ్వరరావు, ఏ. ఆంజినేయులు, టి. మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి గూడూరు మండలంలో క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ


- సర్వేపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం



**తోటపల్లి గూడూరు, జూన్ 1 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తోటపల్లి గూడూరు మండలంలోని పాపిరెడ్డిపాలెం పంచాయతీ అరుంధతివాడలో జరిగిన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ క్రియాశీలక వాలంటీరు వంగిపూడి జయసుధ నమోదు చేసిన సభ్యులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ, "జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం క్రియాశీలక సభ్యత్వాన్ని ప్రారంభించాం. ఈ సభ్యత్వం పొందిన వారికి పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములుగా మారే అవకాశం లభించడంతో పాటు, ప్రమాదవశాత్తు గాయపడితే రూ.50,000 వరకు వైద్య భరోసా, మరణం సంభవించిన పక్షంలో రూ.5 లక్షల ఆర్థిక సహాయం చెక్కు రూపంలో అందించే విధంగా ఈ పథకాన్ని రూపొందించాం" అని వివరించారు. ప్రతి క్రియాశీలక సభ్యునికి ప్రత్యేక ఐడి కార్డు, పవన్ కళ్యాణ్ సంతకం గల పార్టీ భావజాల పత్రాన్ని కూడా అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, తోటపల్లి గూడూరు మండల మహిళా అధ్యక్షురాలు వంగిపూడి జయసుధ, జనసేన కార్యకర్త సందూరి శ్రీహరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ బంజారా పౌరుడు సేవాలాల్ సైనికులుగా పని చేయాలి


**రవీందర్ నాయక్**



**శేరిలింగంపల్లి, జూన్ 1 (జనస్వరం) :** గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భోగ్ బండారో కార్యక్రమం, బంజారా వేద పాఠశాలను బంజారా నాయకులు మాజీ మంత్రి బంజారా గాంధీ అయినా రవీందర్ నాయక్ చేతుల మీదుగా బంజారా వేద పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ ఈ తరం బంజారా పిల్లలు, యువకులు బంజారాల సంస్కృతి సాంప్రదాయం, సేవాలాల్ మహారాజ్ బంజారాల జాగృతి కోసం చేసిన పోరాట ప్రతిమలను తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి బంజారా పౌరుడు సేవాలాల్ మహారాజ్ సైనికులుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బంజారా గాయకులు బంజారా ప్రవచనకర్త ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్న డాక్టర్ ఎస్‌పి.నాయక్, ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వామి నాయక్, తిరుపతి నాయక్, సీతారాం నాయక్, రెడ్యానాయక్, శంకర్ నాయక్, హనుమంతు నాయక్, లక్ష్మణ్ నాయక్, మహేష్ యాదవ్, లకపతి నాయక్, గోపి నాయక్, జితేందర్ నాయక్, రాఘవేంద్ర, రవి, శంకర్, మురళి నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 41వ డివిజన్‌లో మూడు కొత్త రేషన్ డిపోల ప్రారంభం

**పాల్గొన్న జనసేన నాయకుడు కూరకుల సురేష్ సహా ఎన్డీఏ కూటమి నేతలు**



**విజయవాడ, జూన్ 1 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** నగరంలోని 41వ డివిజన్ పరిధిలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన మూడు రేషన్ డిపోల ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు కూరకుల సురేష్ పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎన్డీఏ కూటమికి చెందిన నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూరకుల సురేష్ మాట్లాడుతూ, "ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం తిరిగి రేషన్ డిపోలు పునఃప్రారంభించడం సాహసోపేత నిర్ణయం. ఇది ప్రజా సంక్షేమానికి నిదర్శనం. రేషన్ వాహనాల వల్ల ప్రజలు గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ప్రభుత్వం ప్రతి నెలా నిర్దిష్ట సమయాల్లో షాపుల ద్వారా నేరుగా రేషన్ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవడం అభినందనీయం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక జనసేన కార్యకర్తలు, రేషన్ డిపోలు నిర్వహించబోయే నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


## తైక్వాండోలో మెరిసిన గన్నవరం అక్కతమ్ముళ్లు

**సాయిచిన్మయి, సాయిప్రశాంత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక**



**విజయవాడ, జూన్ 1 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ఉమ్మడి కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 1న విజయవాడలోని ఆంధ్ర లయోలా కాలేజీ ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో ఎంపిక పోటీల్లో గన్నవరం ప్రాంతానికి చెందిన అక్క తమ్ముళ్లు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో అండర్-11, అండర్-14, అండర్-17, అండర్-18, అండర్-21, సీనియర్ విభాగాల్లో మొత్తం 350 మంది క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, కోచ్‌లు పాల్గొన్నారు. ఈ పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహించినట్లు జిల్లా తైక్వాండో కోచ్ పి.గౌరీ శంకర్ తెలిపారు. గన్నవరం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మానికొండ సాయి సత్య చిన్మయి అండర్-17 విభాగంలోని 65o కేజీల విభాగంలో కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) సాధించింది. ఆమె తమ్ముడు, స్థానిక శ్రీ మల్లికార్జున స్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్న మానికొండ సాయి ప్రశాంత్ అండర్-14 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడు. వీరిద్దరూ గతంలో కూడా క్రీడాప్రతిభను నిరూపించగా, 2024 నవంబర్లో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనటానికి జమ్మూకాశ్మీర్ వెళ్లారు. క్రీడలతో పాటు చదువులోనూ మెరుగైన ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పలు అవార్డులు అందుకున్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అనంతపురం జిల్లా తాడిపత్రిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో కూడా ఈ అక్కతమ్ముళ్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తారని కోచ్ గౌరీ శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడాభిమానులు, విద్యా సంస్థల ప్రతినిధులు, స్థానికులు వీరిని అభినందిస్తున్నారు.

## అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



**పులివెందుల, జూన్ 1 (జనస్వరం) :** పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వారాంతపు కార్యక్రమాల్లో భాగంగా పరిపాలనాధికారి విశ్వనాథరెడ్డి పర్యవేక్షణలో ఈ నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పులివెందుల పట్టణంలోని శ్రీ రాజా కళానిలయం అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారుల నాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను రంజింప చేశాయి. వేసవి సెలవులతో పాటు ఆదివారం కావడంతో శిల్పారామం సందర్శకులతో కిక్కిరిసింది.

## "వెన్నుపోటు" పోస్టర్ల ఆవిష్కరణ



**పులివెందుల, జూన్ 1 (జనస్వరం) :** పట్టణ పరిధిలోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు వెన్నుపోటు నిరసన కార్యక్రమం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, వైసీపీ మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ ఆదేశాల మేరకు ఎంపీ అవినాష్ రెడ్డి నాయకత్వంలో బుధవారం ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం విఫలమైందని. ప్రభుత్వ వైఫల్యాలను వినతిపత్రం రూపంలో ఆర్డీఓకు అందజేస్తామన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గం పరిధిలోని వైసీపీ శ్రేణులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

## భార్యను చంపి.. ఆపై భర్త ఆత్మహత్య



**పులివెందుల జూన్ 1 (జనస్వరం) :** భార్యను చంపేసి ఆపై భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన కడప జిల్లా చెన్నూరులో ఆదివారం చోటు సుకుంది. భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకుని ఉంటాడని స్థానికులు అనుమానిస్తున్నారు. అతడు 11 రోజుల క్రితం కువైట్ నుంచి వచ్చినప్పటి నుంచి వీరి మధ్య రోజూ గొడవవలు జరిగేవన్నారు. వీరికి గంగ, మౌనిక అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## రేషన్ షాపుల ద్వారానే నిత్యావసర సరుకులు పంపిణీ




**విఆర్‌పురం, జూన్ 1 (జనస్వరం) :** రాష్ట్రంలోని పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను ప్రతి నెలా నేరుగా రేషన్ దుకాణాల ద్వారానే అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త విధానానికి జూన్ 1వ తేదీ నుంచి అమలు ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్థానిక రేషన్ షాపు వద్ద నిత్యావసర సరుకులను కూటమి నాయకులు ప్రజలకు పంపిణీ చేశారు. ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు చౌకధరల దుకాణాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని కూటమి నాయకులు ప్రకటించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ దుకాణాలు తెరిచి ఉంటాయని వివరించారు. పెద్దలందరికీ అందుబాటులో ఉండేలా, ముఖ్యంగా దివ్యాంగులు 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి నివాసాల వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేసే ఏర్పాట్లు ప్రభుత్వం చేసినట్లు వెల్లడించారు. ప్రతి పేద కుటుంబానికి నిత్యం అవసరమైన సరుకులు సకాలంలో, సక్రమంగా అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని కూటమి నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసమ్మ, గంగా భవాని, ఐటీడీపీ కన్వీనర్ సిద్దు, శేఖర్, సూరి, ఆది, అంజనరావు, బీజేపీ నాయకులు రాంబాబు, సీపీఐ నాయకులు కర్నాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డిపాలెం రేషన్ షాపులో నిత్యావసర సరుకుల పంపిణీ



**కోవూరు, జూన్ 1 (జనస్వరం) :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని జనసేన పార్టీ కోవూరు నియోజకవర్గ ఇంచార్జ్ చప్పిడి శ్రీనివాసులు రెడ్డి బుచ్చిరెడ్డిపాలెంలో ప్రారంభించారు. బుచ్చి మండల జనసేన అధ్యక్షులు మాధవరావు, పసుపులేటి సురేష్ పిలుపుతో జరిగిన ఈ కార్యక్రమంలో రేషన్ షాపులో లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చప్పిడి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అలాగే 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగుల కోసం రేషన్ సరుకులు వారి ఇంటి వద్దకే పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ గున్నం మల్లికార్జున, టీడీపీ కౌన్సిలర్, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.


## యోగాంధ్ర కార్యక్రమంలో మాజీ సైనికులు



**ఏలూరు, జూన్ 1 (జనస్వరం) :** ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి వారి అదేశాల మేరకు ఏలూరు జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సైనిక సంకేమ అధికారి కె.వి. సాయిప్రసాద రావు తెలిపారు. ఆదివారం స్థానిక కోటదిబ్బలోని మాజీ సైనికుల సంక్షేమ సంఘం భవనంలో ఏలూరు జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కేతినేని భాస్కరరావు, కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ యోగా గురువు ఎక్స్ సార్జంట్ కె. ఆదినారాయణ యోగా ప్రాణాయామం ప్రాక్టీస్ చేయించారు. సుమారు 25 మంది మాజీ సైనికులతో పాటు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ప్రసాద రావు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# భీమడోలులో రేషన్ పంపిణీ పునః ప్రారంభ కార్యక్రమం

- **పాల్గొన్న ఉంగుటూరు శాననసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి**
- **65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేసిన ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు,**



**భీమడోలు, జూన్ 1 (జనస్వరం) :** భీమడోలులో రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ పునః ప్రారంభ కార్యక్రమంలో ఉంగుటూరు శాననసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పాల్గొన్నారు.రేషన్ షాపులో బియ్యం, పంచదార పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, దివ్యాంగుల వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆప్కాబ్ చైర్మన్, ఏలూరు డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ రేషన్ సరుకులనుపాత పద్దతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని తెలిపారు. వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందన్నారు. ఎండీయూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని చెప్పారు.దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల వారు పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 1123 రేషన్ దుకాణాల ద్వారా 6,20,146 రైస్ కార్డుదారులు ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8.00 గంటల నుంచి మ.12 గం.వరకు, తిరిగి సా.4.00 నుంచి రా.8.00 గంటల వరకు తమకు దగ్గరలో ఉన్న రేషన్ షాపు నుంచి రేషన్ తీసుకోవచ్చన్నారు. అలాగే 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారులకు, దివ్యాంగులకు ప్రతినెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు మ.12 గంటల నుంచి సా.4 గం.వరకు సంబంధిత రేషన్ డీలర్ల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దకే రేషన్ అందించబడుతుందన్నారు. కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టోల్ ఫ్రీ నెంబర్ ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో లబ్ధిదారులతో వాట్సప్ గ్రూపు క్రియేట్ చేసి రేషన్ పంపిణీ సమాచార ఇవ్వాల్సిందిగా డీలర్లను ఆదేశించారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ రైస్ కార్డుదారులకు ఎటువంటి ఆసౌకర్యం లేకుండా రేషన్ అందించాలనే ఉద్దేశంతో రేషన్ దుకాణాలు వద్దే రేషన్ అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటికే రేషన్ సరుకులు పంపిణీ చేయడాని కోసం తీసుకువచ్చిన ఎండీయూ వాహనాల పథకం సరైన రీతిలో పనిచేయలేదన్నారు. వాహనాలు నెలలో కొద్దిరోజులే తిరిగేవని, ఒకే చోట నిలిపి సరుకులు ఇచ్చారన్నారు. దీనివల్ల వృద్ధులు, మహిళలు, అనారోగ్యంతో ఉన్నవారికి చాలా ఇబ్బంది అయ్యిందన్నారు. ఈ పరిస్థితిని పరిశీలించిన కూటమి ప్రభుత్వం ప్రజల సౌకర్యం కోసం మళ్లీ పాత విధానాన్ని తిరిగి ప్రారంభించిందని చెప్పారు. ఇప్పుడు ప్రతి కుటుంబం ప్రతి నెల 1 నుంచి 15 వరకు తమకు దగ్గరలో ఉన్న రేషన్ షాపు నుంచి రేషన్ తీసుకోవచ్చనన్నారు. 65 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ఇంట్లోనే రేషన్ సరుకులు పొందేలా ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందని పేర్కొన్నారు. రేషన్ షాపుల్లో రాబోయే రోజుల్లో ఇతర నిత్యావసర వస్తువులు కూడా అందుబాటులోకి తీసుకురానున్నాయని తెలిపారు. దీనివల్ల డీలర్ల ఆదాయం పెరిగి వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన వివరించారు. ఎండీయూ వాహనాల పై ఉన్న లోన్లు ప్రభుత్వమే చెల్లించి, ఆ వాహనాలను లబ్ధిదారులకు ఇస్తున్నారన్నారు. వాళ్లు వాటిని తమ ఉపాధి కోసం ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ మార్పులు ప్రజలకోసం, వారి సౌకర్యం కోసమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శివ రామమూర్తి, తహసిల్దార్ రమాదేవి, మండల, గ్రామ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గత పాలనలో వైసీపీ పెద్దలకే రేషన్ బియ్యం

- **కూటమి ప్రభుత్వంలో నేరుగా పేదలకు నిత్యావసర సరుకులు**
- **ఇకపై డీలర్ల ద్వారా బియ్యం పంపిణీ**
- **ఇంటింటికి సరుకులు పంపిణీ పేరుతో వైసీపీ ప్రభుత్వంలో వాహనాలు పెట్టి దోచేశారు**
- **రేషన్ బియ్యం పంపిణీ లో అక్రమాలకు పాల్పడితే డీలర్లపై చర్యలే**
- **మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



**ఓడిచెరువు/ఆమడగూరు, జూన్ 1 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** గత వైసీపీ పాలనలో పేదల బియ్యం వైసీపీ పెద్దలకే చేరాయని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా వైసీపీ ప్రభుత్వంలో వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పక్కదారి పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడిచెరువు, అమడగూరు మండలాల్లో ప్రభుత్వ చౌక ధాన్యపు కేంద్రాల ద్వారా ఆదివారం పేదలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పేదలకు నేరుగా నిత్యవసర సరుకులు అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇకపై డీలర్ల ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని వెల్లడించారు. ఇంటింటికి సరుకుల పేరుతో గత వైసీపీ ప్రభుత్వంలో వాహనాలు ఏర్పాటు చేసి పేదల బియ్యాన్ని పూర్తిగా దోచేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు తావు లేదని పేర్కొన్నారు. పేదల బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయని డీలర్ల పై చర్యలు తీసుకుంటామని అలాంటి డీలర్ల లైసెన్సు రద్దు చేస్తామని మాజీమంత్రి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు చిరకాలం గుర్తు పెట్టుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓడి చెరువు మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర, మాజీ జడ్పిటీసీ పీట్లా ఓబుల్ రెడ్డి, బుక్కపట్నం మండల ప్రధాన కార్యదర్శి కటారు గంగాధర్, టీడీపీ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, అంజినప్ప, నిజాం, జౌళి బాబా, డీలర్లు ఓబుల్ రెడ్డి, రాజా రెడ్డి, కిష్టప్ప, జాకీర్, గంగాధర్, సోము, లక్ష్మీనారాయణ రెడ్డి, ఆమడ గూరు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పట్టణ ఉపాధి కల్పన డైరెక్టర్ కాలే నాయక్, కృష్ణ మూర్తి, రాజారెడ్డి, నాగేంద్ర రెడ్డి, భాస్కర్, రామచంద్ర, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభి మానులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే ప్రజలకు సరైన న్యాయం

- **మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి 25 కుటుంబాలు టీడీపీలోకి చేరిక**



**ఆమడగూరు, జూన్ 1 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయక త్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందనే నమ్మకంతో టీడీపీ వైపు చూస్తున్నారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు మండలం మహ మ్మదా బాద్‌లో ప్రభుత్వ చౌక ధాన్యపు కేంద్రం ద్వారా పేదలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. టీడీపీ ప్రజల పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి సాధ్యమని భావించి ప్రజలు టీడీపీకి గత ఎన్నికల్లో పట్టం కట్టారని పేర్కొన్నారు. వైసీపీ వల్ల సరైన న్యాయం జరగదనే ఉద్దేశ్యంతో చాలా మంది టీడీపీలోకి చేరుతున్నారని పేర్కొన్నారు. అనంతరం వైసీపీ నుంచి సుమారు 25 కుటుంబాలు మాజీ మంత్రి సమక్షంలో టీడీపీలో చేరారు. మహమ్మదాబాద్ చెందిన అబ్దుల్ రవూఫ్, షేక్షావలి షబ్బీర్ టైలర్ బాబు ఆటో బుజ్జి అబ్దుల్ రెహమాన్ చికెన్ బుజ్జి, ఆసిఫ్, బాబ్జాన్, ఆల్తాప్, జామీర్, పెద్దబ్బులు కరీం, బాబ్జాన్, మన్సూర్ హుస్సేన్, భాష, ఫరూక్ సోము, అరుణతోపాటు పలువురు ముస్లిం కుటుంబాలు చెందిన వైసీపీ కార్యకర్తలు మాజీ మంత్రి సమక్షంలో టీడీపీలో చేరారు. మహమ్మదాబాదులో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్తల ను మాజీ మంత్రి పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం నిలువురాతి పల్లి క్రాస్ వద్ద పశువుల నీటి తొట్టెను ప్రారంభించారు. హాలో అక్కడినుంచి కందుకూరి పల్లిలో టీడీపీ సీనియర్ నాయకుడు టీడీపీ మాజీ కన్వీనర్ సుబ్బయ్యను పరామర్శించారు. పలు సమస్యలను మాజీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అందరికీ తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆమడగూరు టీడీపీ నాయకులు రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ మాజీ జడ్పిటీసీ శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, బోదెప్ప, నంజప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అటు వానలు - ఇటు ఎండలు

**భయపెడుతున్న రోహిణి**



**పులివెందుల, జూన్ 1 (జనస్వరం) :** రోహిణి కార్తె రానే వచ్చింది. ఈ కార్తెలో రోళ్లు పగిలేలా ఎండలు కాస్తాయని పెద్దలు చెబుతుంటారు. మే 25న ప్రారంభమైన రోహిణి కార్తె ఈనెల 8వ తేదీన ముగియనుంది. కానీ అటు నైరుతి రుతుపవనాల ప్రభావం వల్ల వానలు ఇటు రోహిణి కార్తె వల్ల ఎండలు కాస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించడంతో ఈ సారి వర్షాకాలం ముందుగానే వచ్చిందని అందరూ అనుకున్నారు. అనుకున్నట్లుగానే భారీగా వర్షాలు కురవడంతో ప్రాజెక్టులకు కూడా వరద నీరు భారీగా వచ్చి చేరింది. వారంపది రోజులు వర్షాలతో రాయలసీమ వ్యాప్తంగా మంచి వర్షాలు కురిశాయి. రైతులు కూడా ముందస్తుగానే పంటలు వేయడం కోసం సర్వం సిద్ధం చేసుకున్నారు. అయితే రుతు పవనాలు వచ్చినా.. రోహిణి కార్తె ఎండలు తప్పవంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. ముందుగా వచ్చిన వానాకాలానికి కాస్త బ్రేక్ పడినట్లైంది. రుతుపవనాల కదలిక ఈశాన్య భారతదేశం వైపు చురుగ్గా ఉండటంతో, దక్షిణ రాష్ట్రాల్లో రుతుపవనాల కదలిక మందగించింది. దీంతో వర్షాలు తగ్గి ఎండలు మళ్లీ పెరగనున్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది. అయితే రోహిణీ కార్తె అంటే రోళ్లు పగిలేలా ఎండలు కొడతాయని సాధారణంగా మాట్లాడుకుంటారు. అంటే ఈ కార్తెలో ఎండలు తీవ్రంగా ఉంటాయని అభిప్రాయం. కానీ ఈ సారి రుతుపవనాలు ముందుగా ప్రవేశించడంతో వర్షాలు కురుస్తూ వాతావరణం చల్లబడుతూ వస్తోంది. దీంతో ఈ సారి ఎండలు అంతగా ఉండవని అనుకున్నారు. కానీ రుతుపవనాలు కాస్త బ్రేక్ ఇవ్వటంతో రోహిణీ ఎండలు మళ్లీ మొదలవుతాయనే ఊహాగానాలు మొదలయ్యాయి. రోహిణి కార్తె మే 25 నుంచి జూన్ 8 వరకు ఉంది. వాతావరణ కేంద్రం ప్రకారం సాధారణం కంటే రెండు మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో మరో వారం పది రోజులు ఎండలు మండే అవకాశంఉందని అంటున్నారు అధికారులు చెబుతున్నారు. గట్టిగా ఒక వారం రోజులు ఓపిక పడితే ఎండలు కాస్త తగ్గు ముఖం పట్టే అవకాశం ఉంది. పదును వర్షాలు రావడంతో వాతావరణం కూడా చల్లబడే అవకాశం ఉంది. ఆ తర్వాత ఎరువాక సేద్యాలు కూడా పూర్తవుతాయి. జూన్ 15వ తేదీ నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుంది. మంచి వర్షాలు వస్తే వివిధ పంటల సాగుకు అన్నదాతలు ఉపక్రమిస్తారు. ప్రకృతి అన్ని విధాలా సహకరించాలని ఆశిద్దాం.

## విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించడంలో టీడీపీ, వైసీపీ దొందూ దొందే

- **టెన్త్ జవాబు పత్రాల మూల్యాంకనంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం**
- **విద్యా శాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి**
- **డాక్టర్ ఎన్ తులసి రెడ్డి**



**పులివెందుల జూన్ 1 (జనస్వరం) :** రాష్ట్రంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించడంలో టీడీపీ కూటమి, వైసీపీ దొందూ దొందే అని రాజ్యసభ మాజీ సభ్యులు, డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పాలనలో పాటశాల విద్యలో మూడు రకాల పాఠశాలలు వుండేవన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అందరికీ అనుకూలంగా ఉండేవన్నారు. వైసీపీ ప్రభుత్వం ఆరు రకాల పాటశాలలుగా చేసింది. టీడీపీ కూటమి ప్రభుత్వం తొమ్మిది రకాలుగా చేసింది. అందరికీ అయోమయానికి గురి చేసిందన్నారు. జగన్ ప్రభుత్వం పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమం రద్దు చేస్తూ జీవో 85 జారీ చేసిందని. ఇది ఒక చారిత్రిక తప్పిదమన్నారు. తాము అధికారంలోకి వస్తే పై జీఓను రద్దు చేస్తామని టీడీపీ కూటమి ప్రజలకు హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా జీఓ 85 రద్దు కాలేదన్నారు. ఏ దేశంలో గానీ, ఏ రాష్ట్రంలో గానీ ఈ పరిస్థితి లేదన్నారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా తదితర రాష్ట్రాల్లో తెలుగు మాధ్యమం పాఠశాలలుండగా తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్‌లో, పార్టీ పేరులోనే తెలుగుదేశం అని ఉన్న పార్టీ పాలనలో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమం లేక పోవడం విడ్డూరమని, ఎన్‌టీఆర్ ఆత్మ క్షోభిస్తుందన్నారు. టీడీపీ పేరును ఇంగ్లీష్ దేశంగా మార్చడం సమంజసంగా ఉంటుందన్నారు. పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. 66,463 మంది విద్యార్థులు రీకౌంటింగ్‌కు లేదా రీ వాల్యుయేసన్‌కు అప్లై చేసుకోగా 11175 మంది మార్కుల్లో తేడా రావడం గమనార్హమన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన రామి శెట్టి సాయి కుందనకు 34 మార్కులు రాగా రీవాల్యూ యేసన్ తర్వాత 93 మార్కులు వచ్చాయని, దీనిని బట్టి మూల్యాంకనం ఎంత అస్తవ్యస్థంగా జరిగిందో అర్థమవుతోందన్నారు. విద్యార్థి జీవితంలో పదవ తరగతి కీలకమని, అక్కడ తప్పులు జరిగితే విద్యార్థులు, వారి తల్లి దండ్రులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతారన్నారు. విద్యా శాఖ మంత్రిగా లోకేష్ పూర్తి వైఫల్యం చెందారని అందుకు లోకేష్ భాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలి. లేకుంటే ముఖ్యమంత్రి లోకేష్‌ను మంత్రి వర్గం నుండి తప్పించాలి లేదా శాఖ నైనా మార్చాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# గత వైసీపీ ప్రభుత్వ హాయంలో పేదల బియ్యాన్ని కూడా పెద్దఎత్తున స్మగ్లింగ్ చేసింది

- పేదల బియ్యం అక్రమాలను అరికట్టేందుకే ప్రభుత్వం కఠిన చర్యలు
- పేదల బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయపోతే డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తాం
- కూటమి ప్రభుత్వంలో డీలర్ల ద్వారా నేరుగా పెదలకే నిత్యావసర సరుకులు పంపిణీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిచే చౌక ధాన్యపు షాపు ద్వారా పేదలకు బియ్యం పంపిణీ
- వృద్ధుల ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి సరుకులు అందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర



**కొత్తచెరువు/పుట్టపర్తి/బుక్కపట్నం, జూన్ 1 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** గత వైసీపీ ప్రభుత్వంలో పేదల బియ్యాన్ని కూడా మగ్లింగ్ చేసి వైసీపీ పెద్దలు సొమ్ము చేసుకున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజవర్గం కొత్త చెరువు మండల కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ చౌక ధాన్య పు ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. అనంతరం వృద్ధుల ఇంటికి వద్దకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి నిత్యావసర వస్తువులు అందజేశారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పూల వర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా కొత్త చెరువు, పుట్టపర్తి, బుక్క పట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక ధాన్య పు షాపుల డీలర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం సైతం పక్కదారి పట్టించారని మండిపడ్డారు. పేదల బియ్యం అక్రమాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని చెప్పారు. పేదల బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయని డీలర్ల లైసెన్స్ రద్దు చేస్థామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో డీలర్ల ద్వారా ప్రజలకు సరుకులు పంపిణీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారన్నారు. పేదల కడుపు నిండా మూడు పూటలా అన్నం తింటున్నారంటే టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావే ముఖ్య అధ్యుడు అన్నారు. టీడీపీని ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలు జీవితాంతం తెలుగుదేశం పార్టీని గుర్తు పెట్టుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కూడా వివిధ మార్గాల్లో స్మగ్లింగ్ చేసి ప్రజల సొమ్ము దోచుకున్నారని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన రూ.2లకే కిలో బియ్యం ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నెలలో 15 రోజులు ప్రభుత్వ చౌక ధాన్యపు డీలర్ల ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తారని తెలిపారు. వృద్ధుల, వికలాంగులకు స్వయంగా ఇంటి వద్దకు నిత్యావసర సరకులు అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, స్టార్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్ల వివాహానికి విశ్వబ్రాహ్మణుల సహాయం




**ఏలూరు, జూన్ 1 (జనస్వరం) :** నగరానికి చెందిన పేదింటి ఆడపిల్ల వివాహానికి విశ్వబ్రాహ్మణ సంఘీయులు పెద్దమనసుతో అందించిన ఆర్థిక సహాయాన్ని ఆదివారం కామాక్షి విశ్వబ్రాహ్మణ సత్రంలో చిట్టూరి సత్యన్నారాయణ కుటుంబానికి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అప్పలభక్తుల శివకేశవ రావు (శివ శ్రీ) అందజేశారు. కమ్మరి వృత్తి ద్వారా జీవనం సాగించే చిట్టూరి సత్యన్నారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారి రెండవ కుమార్తె వివాహం చేసేందుకు తగిన ఆర్థిక స్థోమత లేక విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జిల్లా సంఘం కార్యదర్శి శివశ్రీ నిఆశ్రయించగా శివ శ్రీ విజ్ఞప్తి మేరకు విశ్వబ్రాహ్మణ సంఘీయులు. విరాట్ సేవా ట్రస్ట్, వెస్సోట్రస్ట్, ఏలూరు పట్టణ స్వర్ణకార సంఘం, శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం, వడ్రంగిపనివారల సంక్షేమ సంఘం సభ్యులు, షుమారు లక్షా ఏభై వేల రూపాయలు ఖర్చుతో వివాహం జరిపించేందుకు ముందుకొచ్చారు. కాగా ఆదివారం సంఘీయులసమక్షంలో కొంత నగదు ను ఆ కుటుంబానికి అందచేశారు. ఈసందర్భంగా శివశ్రీ మాట్లాడుతూ నా విజ్ఞప్తికి స్పందించి. పేదింటి ఆడపిల్ల వివాహానికి మంచి మనసుతో ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వివాహానికి మాంగల్యం ఇతర ఆభరణాలు నగదు అందిస్తున్న ఏలూరు పట్టణ స్వర్ణకార సంఘానికి. విందుభోజన ఏర్పాట్లు చేస్తున్న విరాట్ సేవా ట్రస్ట్ వారికి, వెస్సోట్రస్ట్ హైదరాబాద్ వారికి, కామాక్షి విశ్వబ్రాహ్మణ సత్రం పాలక వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమసోదరి వివాహానికి పెద్దమనసుతో సహకరిస్తున్న సంఘీయులందరికి చిట్టూరి కామాక్షి కృతజ్ఞతలు తెలిపారు కాగా ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు. లక్కోజు వెంకటేశ్వరరావు (కొండబాబు) ప్రధాన కార్యదర్శి లంకల పల్లి జగదీష్ విరాట్ సేవా ట్రస్ట్ చైర్మన్ కొత్తల శివకుమార్ ట్రస్ట్ సభ్యులు, వడ్రంగి పనివారల సం క్షేమ సంఘం అధ్యక్షుడు పొట్లూరి శివరావు, సంఘం నాయకులు అద్దంకి సత్యన్నారాయణ, కామ కోటి సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించడమే గుండుగొలను గురజాడ విద్యానికేతన్ నికేతన్ లక్ష్యం



**భీమడోలు, జూన్ 1 (జనస్వరం) :** మండలంలోని గుండుగొలను పరిసర ప్రాంతాల్లో గురజాడ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నాణ్యమైన విద్యను క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయులచే మంచి విద్యా బోధన అందిస్తూ ముందుకు దూసుకుపోతుందని గుండుగొలను గురజాడ విద్యానికేతన్ అధినేత పాతూరి విద్యానంద బాబు అన్నారు. ఆదివారం గుండుగొలను పాత ఆంధ్ర బ్యాంక్ బిల్డింగ్ భోగరాజు వారి వీధిలో ఉన్న గురజాడ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి తమ సొంత క్యాంపస్‌లోనే క్లాసులు నిర్వహణ చిన్న తనం నుండి చిన్నారులకు అవగాహనతో కూడిన విద్య, మంచి వాతావరణంలో ఒత్తిడి లేని విద్యను అందిస్తూ డిజిటల్ క్రాస్ రూంలో విద్యను అభ్యసిస్తున్నామని, అర్హత, అనుభవం, అంకితభావం ఉన్న ఉపాధ్యాయులచే ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపుతూ, గత 25 సంవత్సరాలుగా గురజాడ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఉత్తమ విద్యను అందిస్తున్నామని అడ్మిషన్లు జరుగుతున్నాయని భీమడోలు, గుండుగొలనుతో పాటు శివారు గ్రామాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యానంద బాబు కోరారు.

## ప్రజలకు సౌలభ్యం కోసమే రేషన్ దుకాణాల్లో సరుకులు పంపిణీ



**కూనవరం, జూన్ 1 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలో రెవెన్యూ సిబ్బంది, కూటమి నాయకులు పండగలా నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశానుసారం, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష భాస్కర్ సూచనలతో కూటమి నాయకులు ఆదివారం నాడు రేషన్ షాప్ వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ జరుగుతుందని ఉదయం 8-12, సాయంత్రం 4-8 గంటల వరకు రేషన్ షాపులు పని చేస్తాయని చెప్పారు. ఈ 15 రోజుల్లో అవకాశం ఉన్న సమయాల్లో రేషన్ తీసుకునే వెసులుబాటును ప్రజలకు కల్పించామని తెలిపారు. అలాగే 65 యేళ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు వారి వారి ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అర్హులైన వారికి ప్రభుత్వం బియ్యాన్ని పూర్తిగా ఉచితంగా అందజేయనుంది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎడవల్లి భాస్కరరావు, బరపాటి ప్రకాశరావు చెలికాని ఉమా, గడ్డిపాటి ప్రసాద్, వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, సర్పంచ్ హేమంత్, దాసరి నరేంద్ర, షరీఫ్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విరగగాసిన లిచ్చి చెట్టు ఆకట్టుకుంటోంది



**చింతపల్లి, జూన్ 1 (జనస్వరం) :** మండల కేంద్రంలోని చింతపల్లి ఉద్యానవన కేంద్రంలో విరగగాసిన లిచ్చి చెట్టు ప్రస్తుతం స్నేహితులు, గ్రామస్థుల దృష్టిని ఆకర్షిస్తోంది. పండ్ల భారం ఎక్కువగా ఉండటంతో శాఖలు వంగిపోవడం, పైపైన నుంచే కాయల గుచ్ఛాలు స్పష్టంగా కనిపించడం గమనార్హం. ఈసారి చెట్టు సమృద్ధిగా ఫలాలను కలిగించడంతో చింతపల్లి ఉద్యానవన కేంద్రం సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెట్టు పొడవు ఎక్కువగా ఉండటంతో కొంతమంది సిబ్బంది ఎక్కి పండ్లు కోస్తున్నారు. ఈ దృశ్యం నిత్యజీవితంలో అరుదుగా కనిపించే ప్రకృతి కళాత్మకతకు ఉదాహరణగా నిలుస్తోంది. లిచ్చి ఫలాల వర్షాకాల ఋతువు ప్రారంభ సమయంలో ఇలా విరివిగా ఫలించడాన్ని చింతపల్లి గ్రామస్తులు ఆశ్చర్యంగా చూస్తున్నారు. ఈ సందర్భంగా చింతపల్లి ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త శెట్టి బిందు మాట్లాడుతూ ఇలాంటి సమృద్ధి సాధించాలంటే గుణాత్మక విత్తనాలు, తగిన సంరక్షణ, సమయానికి ఎరువులు, నీటి సరఫరా వంటి అంశాలు ముఖ్యంగా తీసుకోవాలని పేర్కొన్నారు. లిచ్చి పండ్లు శరీరానికి శక్తిని అందించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో ముఖ్యపాత్ర వహిస్తాయన్నారు. ఈ చెట్టు దిగుబడితో ఆర్థికంగా మంచి ఆదాయం వచ్చే అవకాశముందని అంచనా. ఇలాంటి మరిన్ని పంటల సాగు ద్వారా గ్రామీణ అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.

## బియ్యం అక్రమ రవాణాను నిరోధించడానికే దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ

- ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం సాయంత్రం దుకాణాల్లో రేషన్ అందిస్తారు
- దుకాణదారులే వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి రేషన్ ఇవ్వాలి
- మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, జూన్ 1 (జనస్వరం) :** రేషన్ పంపిణీలో అవకతవకలకు అవకాశం లేకుండా రేషన్ దుకాణాల ద్వారానే ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ బియ్యం, పంచదార పంపిణీ చేపట్టినట్లు మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని 18వ వార్డులోని చౌకధరల దుకాణం-19లో రేషన్ పంపిణీని ప్రారంభించిన ప్రత్తిపాటి అనంతరం మీడియాతో మాట్లాడారు. నేటి నుంచి కూటమి ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ప్రారంభించిన పంపిణీ విధానం ప్రజలకు కచ్చితంగా ఉపయోగపడుతుందన్నారు. గతంలో టీడీపీప్రభుత్వం రేషన్ సరుకుల్ని దుకాణాల ద్వారానే ప్రజలకు అందించిందని, జగన్ హాయాంలో ఆ పద్ధతి తీసేసి వాహనాలను ప్రవేశపెట్టారన్నారు. వృద్ధులు, వికలాంగులకు మాత్రం ఇళ్లకు వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించినట్లు తెలిపారు. మొబైల్ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ జరిగినప్పుడు అందుబాటులో ఉన్న కార్డుదారులకు మాత్రమే రేషన్ ఇచ్చేవారని, వాహనం వచ్చే సమయానికి ఇంట్లో లేకపోతే, మరలా రేషన్ దుకాణం వద్దకే వెళ్లేవారన్నారు. గతప్రభుత్వంలో రేషన్ పంపిణీలో జరిగిన అవకతవకలు, తప్పిదాలను నివారించడానికే కూటమి ప్రభుత్వం మరలా పాత విధానాన్ని పునరుద్ధరించిందన్నారు.

**సాంకేతిక సమస్యలు ఎదురైనా రేషన్ పంపిణీ ఆగదు..**

ప్రభుత్వం లక్ష్యం నెరవేరేలా కార్డుదారులందరికీ నిర్ణీణ సమయానికి రేషన్ అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని, దుకాణాలకు రాలేనివారికి ఇళ్లవద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని స్పష్టమైన ఆదేశాల ఇవ్వారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. సర్వర్ పనిచేయకపోయినా, సాంకేతిక సమస్యలు ఎదురైనా కార్డుదారులకు ఇబ్బంది లేకుండా రేషన్ పంపిణీ జరగాలని ప్రభుత్వం చెప్పిందన్నారు. రాష్ట్రంలో కోటి 40 లక్షలకు పైగా రేషన్ కార్డులుంటే, వాటిలో 90 లక్షల కార్డులకే కేంద్రం రేషన్ అందిస్తోందని, మిగిలిన కార్డులకు రాష్ట్రప్రభుత్వమే సొంత ఖర్చుతో అందిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. రేషన్ పంపిణీకి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజలతో మాట్లాడిన ప్రత్తిపాటి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణీ జరగాలని, ప్రభుత్వ ఆదేశాలప్రకారం దుకాణాలకు రాలేనివారి ఇళ్లకు వెళ్లి డీలర్లే స్వయంగా రేషన్ అందించాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, అరెకట్ల కోటేశ్వరరావు, జాలాది సుబ్బారావు, కొండాలి శ్రీనివాసరావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదంలో తీవ్ర గాయాలైన పరుచూరి రమణయ్యకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అండ

- తిరుపతి కిమ్స్‌లో మెరుగైన వైద్యం
- టీడీపీ కుటుంబ సభ్యులు పరామర్శ, కుటుంబానికి ఆర్థిక భరోసా





**నెల్లూరు, జూన్ 1 (జనస్వరం) :** గత నెల 29వ తేదీన కడప గడపలో జరిగిన మహానాడుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురైన ఉదయగిరి నివాసి టీడీపీ క్రియాశీలక సభ్యుడు, పరుచూరి రమణయ్యకు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అండదండలు అందిస్తున్నారు. మొదట కడపలో వైద్యం చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని కిమ్స్ లో చేర్చారు. అక్కడ మెరుగైన వైద్యం అందుకున్న పరుచూరి రమణయ్య ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక నాయకుల చేత సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, తిరుపతి శాసనసభ్యుడు పులివర్తి నానితో మాట్లాడి టీడీపీ కుటుంబ సభ్యులకి అండదండలు అందించాలని కోరారు. ఆయన సహాయంతో కిమ్స్ లో రమణయ్యకు మెరుగైన వైద్యం అందుతుంది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, బొజ్జ నర్సింలు, ఉప్పుటూరి వెంకటయ్య, ఐటీడీపీ ఉదయగిరి అధ్యక్షులు రామ్మోహన్ యాదవ్, రోశయ్య తదితరులు తిరుపతిలోని కిమ్స్‌లో పరుచూరి రమణయ్యను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాకు ప్రాణ బిక్ష పెట్టారని, ఆయన చొరవతోనే పునర్జన్మను పొందాను అన్నారు. జీవితాంతం టిడిపి తోనే ప్రయాణం సాగిస్తానన్నారు.

## గ్రంథాలయాలు జ్ఞానానికి, విజ్ఞానయానికి నిలయాలు




**దెందులూరు, జూన్ 1 (జనస్వరం) :** గ్రంధాలయాలు జ్ఞానానికి, విజ్ఞానానికి నిలయాలని ,ఇవి మనసుకు ఆనందం మనశ్శాంతిని కలిగిస్తాయని గ్రంథపాలకులు గురిందపల్లి రాంబాబు అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు ఆటపాటలతో పాటు జ్ఞానాన్ని అందించే పుస్తకాలను చదివించారు. అంతేకాకుండా మహోన్నతుల జీవిత చరి త్రలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి గురిందపల్లి రాంబాబు ఆధ్వర్యంలో జరిగాయి. తదుపరి విద్యార్థులకు స్నాక్స్ అందించారు.

## కట్టా కిష్టాయమ్మకు ప్రత్తిపాటి పుల్లారావు నివాళి



**చిలకలూరిపేట, జూన్ 1 (జనస్వరం) :** రూరల్ మండలంలోని వేలూరు గ్రామంలో ఇటీవల మరణించిన టీడీపీ గ్రామ అధ్యక్షుడు కట్టా వేణు తల్లి కట్టా కిష్టాయమ్మకి ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, మురకొండ మల్లిబాబు, షేక్ జానీబాషా, షేక్ అజార్ సహా మండల, గ్రామ స్థాయి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## షష్టిని పురస్కరించుకుని.. శ్రీసుబ్రహ్మణ్యస్వామికి విశేషపూజలు



**శ్రీశైలం, జూన్ 1 (జనస్వరం) :** శ్రీభ్రమరాంభ మల్లికార్జున స్వామివార్ల ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి (కుమారస్వామి) వారికి షష్టితిధిని పురస్కరించుకుని ఆదివారం ఉదయం విశేష పూజలు, హెూమం నిర్వహించారు. దేవస్థానం నిర్వహించే సర్కారిసేవలలో భాగ ంగా ప్రతి మంగళవారం కృత్తికానక్షత్రం, షష్టితిధి రోజులలో ఈ స్వామివారికి విశేష అభిషేకం, పూజాదికాలు దేవస్థానం సేవగా నిర్వహిస్తారు. షష్టి తిధిని పురస్కరించుకుని కార్యక్రమం నిర్వి ఘ్నంగా జరిగేందుకు ముందుగా ఆలయ అర్చక, వేదపండితులు మహాగణపతి పూజ జరిపించి శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరినీళ్లు, వివిధ పండ్ల రసాలతో అభిషేకం జరిపించారు. అదేవిధంగా సుబ్రహ్మణ్య స్వామి హెూమం నిర్వహించారు.

## చిలకలూరిపేటలో ఉచిత హెూమియో వైద్య శిబిరం



**100 మందికి మందుల పంపిణీ**

**చిలకలూరిపేట, జూన్ 1 (జనస్వరం) :** స్థానిక చౌత్రా సెంటర్, శివాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, జ్ఞాన మందిరం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవి సేవా సంఘ్ ఆధ్వర్యంలో డాక్టర్ కుప్పాల సాయి జగదీశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 100 మందికి అన్ని రకాల వ్యాధుల కోసం ఉచితంగా మందులు పంపిణీ చేయబడ్డాయి. కార్యక్రమంలో సేవలందించిన డాక్టర్ కుప్పాల సాయి జగదీశ్వరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవి సేవా సంఘ్ అధ్యక్షులు కొత్త కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రాచమల్లు సూర్యరావు, కోశాధికారి భవనాశి కోటేశ్వరరావు, బొగ్గులకొండ ఆశ్రమ శ్రీ పిచ్చేశ్వరరావు స్వామీజీ, చేవూరి కృష్ణమూర్తి, ఆలపాటి కాలేషా, కొత్తూరి కృష్ణకుమార్, కుప్పాల గౌరీ శంకర్, బాలనాగు సాంబశివరావు, కొప్పురావూరి రాధాకృష్ణ, మేళ్లచెరువు గోపాల్ తదితరులు, అలాగే ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవి సేవా సంఘ్ సభ్యులు పాల్గొన్నారు.

# మన మనస్సు.. మన భావోద్వేగం.. మన ఇళయరాజా

**- ఇళయరాజా సంగీతం మన మెదడు, ప్రవర్తన పై చూపే ప్రభావం పై డాక్టర్ యర్రంశెట్టి పరిశోధన!**

**- నేడు ఇళయరాజా పుట్టినరోజు**



అంతర్జాతీయ సైంటిఫిక్ రీసెర్చ్ ఇన్ ఇంజినీరింగ్ మేనేజ్మెంట్ జర్నల్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్, సైకాలజీ నిపుణుడు డాక్టర్ యర్రంశెట్టి విజయ్ సత్య ప్రసాద్ సమర్పించిన "ఇళయరాజాస్ మ్యూజిక్ అండ్ ఇట్స్ ప్రొఫౌండ్ ఎఫెక్ట్ ఆన్ ద మైండ్ అండ్ బిహేవియర్" పరిశోధన పత్రం ఆదివారం ప్రచురితం అయ్యింది. జూన్ 2న సంగీత జ్ఞాని ఇళయరాజా పుట్టినరోజు సందర్భంగా బెంగుళూరుకు చెందిన ఈ అంతర్జాతీయ జర్నల్ లో ఆయన వ్యాసానికి చోటు లభించింది. ఆ జర్నల్‌కు ముఖ్య సంపాదకుడిగా వ్యవహరించిన న్యూయార్క్ కార్నల్ విశ్వవిద్యాలయ ఎలక్ట్రికల్ ఆచార్యుడు ఖుర్రం ఖాన్ అఫ్రిదితో పాటుగా మరో 21 మంది ఉప సంపాదకులు డాక్టర్ యర్రంశెట్టికి రూపొందించిన ఇళయరాజా పరిశోధన అంశాన్ని ఆమోదించి ప్రచురణ విషయాన్ని తెలియజేసారు. ఆ పరిశోధన వ్యాసం జర్నల్లోని వాల్యూం 9, ఇష్యూ 5లో ప్రచురితమైన ప్రతులను, ప్రచురిత ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

**ఆ పరిశోధన వ్యాసానికి తెలుగు అనువాదం :**

ఇళయరాజా.. భారతీయ చలన చిత్ర సీమలో సంగీత రారాజు! సంగీత ప్రియులు ఆయనని "ఇసైజ్ఞాని" (సంగీత మేధావి)గా పిలుచుకుంటారు. భారతీయ సినిమా, ముఖ్యంగా దక్షిణ భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రఖ్యాతి గాంచిన సంగీత దర్శకుడు, గేయ రచయిత మరియు గాయకుడు ఆయన. భారతీయ సినిమా సంగీత క్షేత్రంలో సంగీత ప్రతిభకు నామధేయుడుగా నిలిచిన ఇళయరాజా కోట్లాది మంది అభిమానులను మంత్రముగ్ధులను చేసిన స్వర సంపదతో ఒక గొప్ప సంగీత శిఖరం వలె నిలిచారు. ఆయన కళాత్మకత అనేది భిన్నమైన సంగీత ధోరణులను అనుపమమైన రీతిలో కలిపే సామర్థ్యంతో సమ్మేళితమై ఉంటుంది. తమిళ మరియు తెలుగు జానపద సంగీతానికి చెందిన భూమాతకు దగ్గరైన ధ్వనులను, కర్ణాటక శాస్త్రీయ సంగీతంలోని క్లిష్ట నిర్మాణాలను, అలాగే పాశ్చాత్య శాస్త్రీయ సంగీతంలోని హార్మోనిక్ సంపదను ఎంతో సహజంగా మిళితం చేసే నైపుణ్యంలో ఆయన ఏకైకం. ఆయనకు ఆయనే సాటి!

ఇళయరాజా సంగీతం మానవ మేధస్సు, భావోద్వేగాలు, ప్రవర్తనపై చూపే లోతైన మరియు దీర్ఘకాలిక ప్రభావాన్ని అర్థం చేసుకోవాలన్నా.. సంగీతం మన భావోద్వేగ మరియు ప్రవర్తనా ప్రక్రియలపై ఎలా ప్రభావం చూపుతుందో శాస్త్రీయంగా అధ్యయనం చేయాలన్నా.. సంగీత మనో విజ్ఞాన శాస్త్రం అనే రంగం ద్వారా పరిశీలించాల్సి ఉంటుంది. ఇళయరాజా సంగీతం పై నేను చేసిన పరిశోధన కి అదే ముఖ్య ఆయుధం! ఈ అధ్యయనం ద్వారా ఎన్నో ఆసక్తికరమైన దిశలోకి లోతుగా వెళ్ళే ప్రయత్నం చేసాను. ఈ విశ్లేషణలో, సంగీత మనోవిజ్ఞానంలో స్థిరంగా ఏర్పడిన సిద్ధాంతాలను ఉపయోగించి, ఇలయరాజా స్వరసృష్టుల నుంచి తీసుకున్న ప్రత్యేక ఉదాహరణలతో ప్రత్యేకంగా వివరణలతో అధ్యయనం చేసాను.

ఇళయరాజా స్వరపరిచిన ప్రతి పాటలో ఆయన అద్భుతమైన సృష్టికి అనుకూలమైన ప్రత్యేక సంగీత శైలి ఉంటుంది. నా పరిశోధనలో, ఆయన అనేక పాటల శైలులను విశ్లేషించాను. అలాగే అధ్యయనం నివేదిక రూపొందించాను. అత్యంత ప్రశంసలు పొందిన స్వరకృతులను గుర్తించేందుకు నేను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో పర్యటన చేసి.. సుమారు 2,500 మంది శ్రోతల అభిప్రాయాలను సేకరించి ఈ పరిశోధనను పూర్తి చేశాను.

ఇళయరాజా, భారతీయ చలనచిత్ర సంగీతంలో అత్యంత ప్రభావశీలులలో ఒకరిగా గుర్తించబడ్డారు. ముఖ్యంగా తమిళ, తెలుగు సినిమాలకు ఆయన అందించిన అపారమైన స్వరకృతులు 1,500 కంటే ఎక్కువ చిత్రాలకు సంగీతం అందించడం ద్వారా 7,000 కంటే ఎక్కువ పాటల రూపంలో సంగీత సంద్రాన్ని సృష్టించారు. సంగీతం మానవ మెదడు, ప్రవర్తనపై చూపే మానసిక ప్రభావాన్ని పరిశీలించే క్రమంలో.. సంగీతం భావోద్వేగాలు, జ్ఞానం మరియు సర్వాంగసంబంధమైన మానసిక ఆరోగ్యంపై చూపే ప్రభావాన్ని బయటపెడుతోందని తుది నివేదిక రూపొందించాను.

ఈ నివేదికలో, ఇలయరాజా స్వరసృష్టుల మానసిక, ప్రవర్తనా ప్రభావాలను పలు కోణాల్లో విశ్లేషించబడతాయి. శాస్త్రీయ పరిశోధన, సంగీత విశ్లేషణ, సాంస్కృతిక ప్రాసంగికత, చికిత్సపరమైన ఉపయోగాలు, అనుభవాలను ఆధారంగా తీసుకుని, ఈ నివేదిక పరిధి, సంగీతం, మనస్సు మధ్యనున్న ప్రాథమిక సంబంధాలను, ఇళయరాజా ప్రత్యేక సంగీత శైలిని, భావోద్వేగ రీత్యా ఆ స్వరకృతులు చూపే ప్రభావాన్ని, చికిత్సాత్మక విలువను, సాంస్కృతిక ప్రాముఖ్యతను, సినిమా కథాంశాలపై చూపే ప్రభావాన్ని, కొన్ని పాటల కేస్ స్టడీలు, ఇతర సంగీత విన్యాసాల మధ్య తులనాత్మక విశ్లేషణ ఈ పరిశోధనలో ఉంది.

ఇళయరాజా సంగీత ప్రపంచానికి అందించిన కృషి ముఖ్యంగా తమిళ, తెలుగు, ఇతర దక్షిణ భారతీయ భాషల్లో గొప్ప గుర్తింపును పొందింది. పాశ్చాత్య సంగీత వ్యవస్థలను భారతీయ శాస్త్రీయ సంగీతంతో సమపాళ్లలో మేళవించడంలో ఆయన చేసిన ప్రథమ ప్రయోగాలు, వినోద రంగానికే కాకుండా, శ్రోతల మైండ్, భావోద్వేగం, సామాజిక ప్రవర్తనలపై కూడా రూపాంతరాత్మక ప్రభావాన్ని చూపాయి. ఆయన స్వరకృతులు మానవ మనస్సు, ప్రవర్తనపై పలు రకాలుగా ప్రభావం చూపగలవు, ఇవి విభిన్నమైన కానీ పరస్పరం అనుబంధితమైన అంశాలుగా వర్గీకరించవచ్చు.

**సంగీత పరంపరలు :**

ఇళయరాజా సంగీత ప్రయాణం వివిధ సంగీత సంప్రదాయాలపై లోతైన అవగాహనతో రూపుదిద్దుకుంది. బాల్యంలోనే తమిళ, తెలుగు జానపద సంగీతం ప్రపంచంలో ఆయన మునిగిపోవడం ఆయనకు బలమైన పునాది వేసింది. అనంతరం పాశ్చాత్య శాస్త్రీయ గిటార్ శిక్షణ, అలాగే కర్ణాటక శాస్త్రీయ సంగీతంలోని క్లిష్టతలపై స్వీయ శిక్షణ పొందడం వల్ల ఈ పునాది మరింత బలపడింది. ఈ భిన్న ప్రభావాల సమన్వయం ఆయనను భారతీయ చలనచిత్ర సంగీత ప్రపంచంలో ఒక ప్రముఖ పయనీర్‌గా నిలబెట్టింది. ఈ పరస్పర విరుద్ధ శైలులను సమన్వయం చేసి, కొత్తదనాన్ని తీసుకు వచ్చిన ఆయన దృష్టికోణం ఆ కాలంలో అరుదైనదిగా నిలిచింది. పాశ్చాత్య శాస్త్రీయ సంగీతంలోని హార్మోనీలను, స్ట్రింగ్ అరేంజ్‌మెంట్లను భారతీయ చలనచిత్ర సంగీతంలో విలీనం చేయడం ద్వారా ఆయన నూతన దిశను సృష్టించారు.

**విశిష్టమైన ఇంటర్లూడ్స్ :**

ఇళయరాజా సంగీత కౌశల్యంలో కీలకమైన లక్షణం ఆయన ప్రత్యేకమైన ఆర్కెస్ట్రేషన్ నైపుణ్యం. భారతీయ, పాశ్చాత్య వాద్యాల విస్తృత సంపదను వినియోగించి, వినూత్న వాద్య వ్యవస్థాపనతో, మానసిక సాంద్రతతో కూడిన శబ్ద నిర్మాణాన్ని సృష్టించే ఆయన సామర్థ్యం అసాధారణం. ఆయన పాటలలో వాద్యాల స్థానం వినూత్నంగా, తరచూ ఎన్నో మనస్సు పొరలతో ఉంటుంది, ఇవి శ్రోతలను లోతుగా ఆకర్షిస్తాయి. అంతేకాదు, ఆయన ఇంటర్లూడ్స్ (పాటల మధ్య వాద్య మధ్యవర్తిత్వాలు) కూడా ప్రత్యేకంగా నిలుస్తాయి. ఇవి కేవలం మార్గదర్శక భాగాలు కాకుండా, చిన్న సంగీత కృతుల్లా రూపొందుతుంటాయి. పలు సందర్భాలలో, వాటిలో కౌంటర్ పాయింట్ (ఒకేసమయంలో పలువురు వాద్యాలు స్వతంత్ర స్వరాల ద్వారా సమన్వయం చేయడం) వినిపిస్తూ, వాద్య స్వరాల మధ్య మృదువైన మార్పులతో మాయాజాలాన్ని రేపుతాయి. కొన్నిసార్లు కోరస్‌ను కేవలం గాన భాగంగా కాకుండా, ఒక టెక్స్చర్ లేదా వాద్య భాగంగా వినియోగించడమూ ఆయన నవీనతను చూపుతుంది. ఆయనకు వినూత్న గుర్తింపును తీసుకొని వచ్చింది.

**సంగీత ఆలోచనలు :**

ఇళయరాజా సంగీతంలో తరచుగా కనిపించే శైలి "కౌంటర్‌పాయింట్" అంటే స్వతంత్రమైన పలుపాటల మెలోడీలను పరస్పర సమన్వయంతో అల్లడం. ఈ విధానం ఆయన స్వరకృతులకు జీవన శైలి లోతు, మనస్సు సాంద్రతను అందిస్తుందిబీ ప్రతి వినికిడి కొత్త అంశాన్ని ఆవిష్కరించేలా చేస్తుంది. ఆయన రిథం మరియు గ్రూవ్ పట్ల అవగాహన కూడా విశేషం. జానపద సంగీతం నుంచి పాశ్చాత్య రాక్ సంగీతం (ప్రోగ్రెసివ్ రాక్ సహా) వరకు పలు శైలుల ప్రభావంతో, ఆయన పాటలు ప్రబలమైన, మారుతూ ఉండే లయా ప్రస్థానాన్ని కలిగి ఉంటాయి. దీని వల్ల భావోద్వేగ పరమైన ప్రభావం గణనీయంగా పెరిగింది. అంతేకాదు, నిశ్శబ్దాన్ని కూడా ఆయన వినూత్నంగా వినియోగిస్తారు. భావోద్వేగ గాఢతను పెంచడానికీ, డ్రమాటిక్ స్థితిని కల్పించడానికీ ఈ "మౌనం" కీలక పాత్ర పోషిస్తుంది. భారతీయ, పాశ్చాత్య సంగీత వ్యవస్థలపై లోతైన అవగాహనతో, ఆయన ఒక అసలైన, ప్రత్యేక మనసు వింపు అయిన సంగీత శబ్దాలను సృష్టించారు. ఇది విస్తృత శ్రోతలతో అనుసంధానం ఏర్పరచే విధంగా ఉంది. అత్యంత క్లిష్టమైన సంగీత భావాలను సులభమైన శైలిలో అందించి, ఏ శ్రోత అయినా ఆస్వాదించగలిగేలా చేయడం ఆయన సంగీత ప్రజ్ఞకు నిదర్శనం.

**లయ – వేగం :**

ఇళయరాజా సంగీతానికి ఉన్న భావోద్వేగ అనుసంధానానికి ప్రధాన కారణం ఆయన ప్రాథమిక సంగీత మూలకాలను నిపుణతతో వినియోగించగల సామర్థ్యం. ఆయన మెలోడీలు తరచుగా కర్ణాటక రాగాలకు ఆధారంగా ఉంటాయి. ఇవి భావోద్వేగ పర్యాయాలుగా భారతీయ సంగీతంలో బలంగా స్థాపించబడ్డాయి. ఈ రాగాలను వాడటం ద్వారా ఆయన ప్రత్యేక భావాలను ఉత్తేజితం చేయగలుగుతారు. లయ, వేగం కూడా మన శరీర భావనలపై, భావోద్వేగాలపై ప్రభావం చూపుతాయి. వేగంగా సాగే సంగీతం ఆనందం, ఉల్లాసం కలిగిస్తే, మెల్లగా సాగే సంగీతం శాంతిని లేదా విషాదాన్ని కలిగించగలదు. ఇళయరాజా ఈ లయల మార్పులను అనుసరించి, పాటల భావాన్ని మరింత బలంగా వ్యక్తీకరించగలుగుతారు.

పాశ్చాత్య సంగీతంలోని హార్మోనీ ఉపయోగం ఆయన సంగీతానికి మరింత భావోద్వేగ లోతును తీసుకొస్తుంది. భారతీయ సంప్రదాయ సంగీతం ఎక్కువగా మెలోడీపై ఆధారపడగా, ఇళయరాజా హార్మోనీలు వినియోగించి సంగీతాన్ని భావనాత్మకంగా ఎక్కువ లోతుగా మలుస్తారు. భారతీయ, పాశ్చాత్య వాద్యాల మిశ్రమ వినియోగం ఆయన స్వరకృతులను ప్రత్యేకంగా, వినూత్నంగా మార్చుతుంది. సంగీతంలోని టెన్షన్, రిజల్యూషన్ ప్యాటర్న్‌ను ఆయన చాకచక్యంగా వినియోగించడం, శ్రోత అనుభూతిలో కీలకమైన పాత్ర పోషిస్తుంది. ఈ విన్యాసాలు మానసిక అంచనాలు, ఊహలు ఎలా పని చేస్తాయో అలాగే ప్రభావితం చేస్తాయి. ఇది భావోద్వేగ ప్రయాణంలో తీరిగ్గా మారే ప్రభావాన్ని కలిగిస్తుంది. కర్ణాటక రాగాలలో ఉన్న భావ పరమైన ప్రాసంగికతను, పాశ్చాత్య సంగీతపు హార్మోనీలతో కలిపి, ఆయన ఒక శాస్త్రీయమైన, మానసికంగా ప్రభావశీలమైన సంగీత నిర్మాణాన్ని సృష్టించారు.

**మానసిక ప్రభావానికి ఉదాహరణలు :**

ఇళయరాజా సంగీతం మానసికంగా ఎలా ప్రభావం చూపుతుందనే విషయాన్ని వివిధ పాటల అధ్యయనాల ద్వారా వివరించవచ్చు. ఉదాహరణకు, ఆయన "విషాద గీతాలు" (సాడ్ సాంగ్స్) మెల మెల్లని లయతో, హృదయాన్ని తాకే వాయిద్యాలైన వయోలిన్ లేదా ఫ్లూట్ వంటి వాద్యాల ఉపయోగంతో రూపొందించ బడుతుంటాయి. అలాగే, ఆనందాన్ని వ్యక్తీకరించే పాటలు వేగంగా, శక్తివంతమైన వాద్యాలతో ఉంటాయి. ప్రేమగీతాలు మధురమైన మెలోడీలు, స్ట్రింగ్స్, మృదువైన ఫ్లూట్ వంటివి ఉపయోగించి రూపొందిస్తారు. శాంతిని, విశ్రాంతిని ప్రసాదించే పాటలు నెమ్మదైన లయ, శాంతిదాయక మెలోడీలు, ఫ్లూట్ మరియు వీణ వంటివి వాడుతారు. ఇవి శ్రోతలో ప్రశాంత, సౌఖ్య భావాన్ని కలిగిస్తాయి. ఇళయరాజా సంగీతం మనసు, భావోద్వేగాలు, ప్రవర్తనపై గాఢమైన ప్రభావం చూపుతుంది. ఆయన సంగీతం వినేవారిలో భావోద్వేగాలను ప్రేరేపించడంలో అద్భుతమైన సామర్థ్యం కలిగి ఉంటుంది.

**మూడ్ నియంత్రణ :**

ఇళయరాజా సంగీతం వినేవారి మూడ్‌ను ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు, "రక్కమ్మ కయ్యా తట్టు" వంటి పాటలు ఉత్సాహాన్ని పెంచుతాయి, "తెంద్రల్ వంతు" వంటి పాటలు శాంతిని కలిగిస్తాయి. ఇలాంటివి వినేవారిలో సానుకూల భావోద్వేగాలను ప్రేరేపిస్తాయి.

**స్ట్రెస్ తగ్గింపు :**

ఆయన సంగీతంలో ఉపయోగించే రాగాలు, ప్రత్యేకించి కర్ణాటక సంగీత రాగాలు, శారీరక, మానసిక శాంతిని కలిగిస్తాయి. ఉదాహరణకు, "సాగర సంగమం" చిత్రంలోని సంగీతం వినేవారిలో ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది.

**ఆధ్యాత్మిక భావోద్వేగాలు :**

"జనని జనని" వంటి పాటలు ఆధ్యాత్మిక భావోద్వేగాలను ప్రేరేపిస్తాయి. ఈ పాటలు వినేవారిలో భక్తి భావాన్ని పెంచుతాయి.

**జ్ఞాపకశక్తి మెరుగుదల :**

ఇళయరాజా సంగీతం వినేవారిలో వ్యక్తిగత జ్ఞాపకాలను ప్రేరేపిస్తుంది. పాత పాటలు వినడం ద్వారా గత జ్ఞాపకాలు మళ్లీ గుర్తుకు వస్తాయి.

**సృజనాత్మకత :**

ఆయన సంగీతంలో ఉన్న సంక్లిష్టత, వినూత్నత వినేవారిలో సృజనాత్మకతను ప్రేరేపిస్తుంది. ఇది కొత్త ఆలోచనలు, సృజనాత్మక భావాలను ప్రోత్సహిస్తుంది.

**ఆత్మవిశ్వాసం, శాంతి :**

ఆయన సంగీతం వినేవారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది, మానసిక శాంతిని కలిగిస్తుంది. ఇది వ్యక్తిగత అభివృద్ధికి సహాయపడుతుంది.

**భావోద్వేగ నియంత్రణ :**

ఇళయరాజా సంగీతం వినడం ద్వారా వినేవారు తమ భావోద్వేగాలను నియంత్రించగలుగుతారు. ఇది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

మొత్తంగా, ఇళయరాజా సంగీతం వినేవారిలో భావోద్వేగాలను ప్రేరేపించడం, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, జ్ఞాపకశక్తిని పెంచడం, సృజనాత్మకతను ప్రోత్సహించడం వంటి అనేక ప్రయోజనాలను కలిగిస్తుంది. ఇళయరాజా సంగీతం భావోద్వేగాలు, జ్ఞాపకాలు, ప్రేరణ, సామాజిక అనుబంధం వంటి అనేక మానవ ప్రవర్తనలపై గాఢమైన ప్రభావాన్ని చూపుతుంది.

**సృజనాత్మకతను ప్రోత్సహించడం :**

ఇళయరాజా సంగీతం భారతీయ శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య సంగీత శైలుల సమ్మేళనంతో సృజనాత్మక ఆలోచనలను ప్రేరేపిస్తుంది. ఈ వినూత్న సమ్మేళనం కళాకారులు, రచయితలు, సంగీతకారులకు కొత్త ఆలోచనలను అందిస్తుంది.

**సామాజిక ప్రభావం :**

ఇళయరాజా పాటలు ప్రేమ, కుటుంబం, సామాజిక న్యాయం వంటి అంశాలను స్పృశిస్తాయి. "రుద్రవీణ" వంటి చిత్రాలలోని పాటలు త్యాగం, ప్రేమ వంటి భావాలను వ్యక్తీకరిస్తాయి, ఇవి శ్రోతలలో అనురక్తి, దయ, సహానుభూతిని పెంచుతాయి.

**భావోద్వేగ అనుభవాలు, సామాజిక ప్రవర్తన :**

**ప్రేమ పాటలు :** "సుందరి కన్నాల్ ఒక సేతి", "ఓ ప్రియ ప్రియ" వంటి పాటలు ప్రేమ, కోరికలను ప్రేరేపిస్తాయి.

**విషాద గీతాలు :** "ప్రియతమ నా హృదయమా", "ప్రేమ లేదని ప్రేమించ రాదని" వంటి పాటలు వ్యక్తిగత భావోద్వేగాలను ప్రతిబింబిస్తాయి.

**ప్రేరణ, పని సామర్థ్యంపై ప్రభావం :**

ఇళయరాజా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్లు, ఉత్సాహభరితమైన పాటలు పని సామర్థ్యాన్ని పెంచుతాయి. విద్యార్థులు, ఉద్యోగులు ఆయన సంగీతాన్ని కేంద్రీకరణ కోసం వింటూ ఆస్వాదిస్తారు. "రాజా రాజాధి రాజా", "తకిడ తతిమి" వంటి పాటలు ఉత్సాహాన్ని పెంచుతాయి.

**సినిమాలపై ప్రభావం :**

ఇళయరాజా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్లు సినిమాలలో భావోద్వేగాలను పెంచుతాయి. "నాయకన్", "మౌన రాగం" వంటి చిత్రాలలో ఆయన సంగీతం ప్రేక్షకులను పాత్రలతో అనుబంధింపజేస్తుంది.

**సామాజిక అనుబంధం :**

ఇళయరాజా పాటలు కుటుంబ సమావేశాలు, ప్రయాణాలలో వినిపించబడతాయి, ఇది తరాల మధ్య అనుబంధాన్ని పెంచుతుంది.

**న్యూరోసైకాలజికల్ ప్రభావాలు :**

**నాడీ వ్యవస్థను శాంతింపజేయడం :**

"మౌన రాగం" వంటి పాటలు పారాసింపతటిక నాడీ వ్యవస్థను సక్రియం చేస్తాయి, ఇది రక్తపోటు, గుండె స్పందనను తగ్గిస్తుంది.

**ఫ్లో స్టేట్స్‌ను ప్రేరేపించడం :**

ఇళయరాజా సంక్లిష్టమైన సంగీత కూర్పులు శ్రోతలను పూర్తిగా మనస్సు పొరల్లో మునిగిపోయే స్థితిలోకి తీసుకెళ్తాయి, ఇది సృజనాత్మకతను, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంచుతుంది.

**డోపమైన్ విడుదల :**

"రక్కమ్మ కయ్యా తట్టు", "ఇలయ నిలా" వంటి పాటలు మెసోలింబిక్ వ్యవస్థను సక్రియం చేసి డోపమైన్ విడుదలను ప్రేరేపిస్తాయి, ఇది ఆనందాన్ని కలిగిస్తుంది.

**జ్ఞాపక శక్తి, న్యూరల్ ప్లాస్టిసిటీ :**

కర్ణాటక, పాశ్చాత్య శాస్త్రీయ సంగీత ప్రభావిత కూర్పులు హిప్పోకాంపస్‌ను సక్రియం చేస్తాయి, ఇది దీర్ఘకాలిక జ్ఞాపకాలను మెరుగుపరుస్తుంది.

**భావోద్వేగ ప్రాసెసింగ్, మూడ్ నియంత్రణ :**

ఇళయరాజా సంగీతం అమీగ్డాలా, ప్రీఫ్రంటల్ కార్టెక్స్‌ను ప్రభావితం చేస్తుంది, ఇది భావోద్వేగ నియంత్రణను మెరుగుపరుస్తుంది.

**ఒత్తిడి తగ్గింపు, కార్టిసోల్ నియంత్రణ :**

"జనని జనని" వంటి ఆలస్యం గల పాటలు కార్టిసోల్ స్థాయిలను తగ్గించి, ఒత్తిడిని తగ్గిస్తాయి. ఇళయరాజా సంక్లిష్టమైన సంగీత కూర్పులు ప్రీఫ్రంటల్ కార్టెక్స్‌ను సక్రియం చేస్తాయి, ఇది సృజనాత్మక ఆలోచనలను, సమస్య పరిష్కరణ సామర్థ్యాలను పెంచుతుంది.

**మెదడు అర్ధగోళాల సమకాలీకరణ :**

పోలీరిథమ్స్, అసాధారణ టైమ్ సిగ్నేచర్ల వినియోగం ద్వారా ఇళయరాజా సంగీతం మెదడు లాజికల్, సృజనాత్మక భాగాలను సమకాలీకరిస్తుంది.

**నిద్ర, విశ్రాంతిపై ప్రభావం :**

"పున్నగై మన్నన్ థీమ్" వంటి మృదువైన ఇన్‌స్ట్రుమెంటల్ ట్రాక్‌లు పారాసింపతటిక నాడీ వ్యవస్థను సక్రియం చేసి విశ్రాంతిని, నిద్రను ప్రోత్సహిస్తాయి.

**గ్రహణశక్తి, ప్రవర్తనా ప్రతిస్పందనలపై ప్రభావం :**

సినిమాలలో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్లు భావోద్వేగాలను ప్రభావితం చేసి, ప్రేక్షకుల గ్రహణశక్తిని, భావోద్వేగ అనుభూతులను మార్చుతాయి.

ఇళయరాజా సంగీతం వినోదం మాత్రమే కాదు.. ఇది భావోద్వేగాలను, ప్రవర్తనలను, సాంస్కృతిక గుర్తింపును ఆకారంలోకి తీసుకువచ్చే అనుభవం. ఆయన మానవ భావోద్వేగాలను సంగీతంగా అనువదించే సామర్థ్యం ఆయన సంగీతాన్ని శాశ్వతంగా, థెరప్యూటిక్‌గా మారుస్తుంది.

ఇలయరాజా సంగీతం మానసిక, ఆధ్యాత్మిక, చికిత్సాత్మక లక్షణాలతో కూడినదిగా ఉండటం ఆయన ప్రతిభలో అత్యంత విశిష్టతగా భావించవచ్చు. వినోదాన్ని మించి, ఆయన సంగీతం లోతైన ఆధ్యాత్మిక అనుభూతిని, ఆత్మశాంతిని అందిస్తుంది. భారతీయ శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య సంగీత శైలుల సమ్మేళనంతో రూపొందించిన ఆయన కూర్పులు ధ్యానం, ఉపశమనం, అంతర్ముఖత వంటి అనుభూతులను కలిగిస్తాయి. చాలా మంది శ్రోతలు ఆయన సంగీతాన్ని వినేటప్పుడు ఒక దివ్య అనుబంధం, భావోద్వేగ శుద్ధి, మానసిక శాంతిని అనుభవిస్తారు.

**చికిత్సాత్మక గుణాలు :**

ఇలయరాజా సంగీతం ముఖ్యంగా భారతీయ శాస్త్రీయ సంగీత ఆధారంగా ఉంటుంది, ఇది శరీరంలోని చక్రాలను ప్రభావితం చేసి ఆరోగ్యాన్ని, శాంతిని ప్రసాదించగలదని భావించబడుతుంది. ఆయన ఆధ్వర్యంలో రూపొందిన భక్తి గీతాలు లేదా శాంతియుతమైన పాటలు వినడానికి ప్రశాంతతనిస్తుంది. ఉదాహరణకు, "కుందక్క మండక్క", "సిరి సిరి మువ్వ" వంటి పాటలు శ్రోతలలో భావోద్వేగ సమతుల్యతను, ఆధ్యాత్మిక పునరుత్తేజనను కలిగిస్తాయని చెప్పబడింది.

**ఆధ్యాత్మిక అనుబంధం :**

ఇళయరాజా సంగీతం వినోదాన్ని మించి, వినిపించే వ్యక్తిని లోతైన ఆధ్యాత్మిక అనుభూతికి తీసుకెళ్తుంది. శాస్త్రీయ రాగాలు, సింఫోనిక్ శైలిలో రూపొందించిన ఆయన కూర్పులు శ్రోతలో గంభీర భావాలను, భక్తిని, విశ్వానుబంధాన్ని సృష్టిస్తాయి. ఆయన భక్తి గీతాల్లో ఇది మరింత స్పష్టంగా అనిపిస్తుంది.

**ధ్యాన స్థితిని కలిగించే సంగీతం :**

ఇలయరాజా భక్తి, శాస్త్రీయ సంగీతాలు ధ్యానానికి అనువుగా ఉంటాయి. ఆయన సంగీతం థీటా బ్రెయిన్ వేవ్స్ను సక్రియం చేస్తుంది, ఇవి లోతైన విశ్రాంతి, ఆధ్యాత్మిక మేల్కొలుపుతో సంబంధం కలిగి ఉంటాయి.

ఉదాహరణలు: "జనని జనని", "ఆతుల ఒక కోవిల్ ఉంటే".. ఇవి దేవాలయాల్లో, ధ్యానానికి వినబడే పాటలుగా ప్రాచుర్యంలో ఉన్నాయి.

**శబ్దం ద్వారా చికిత్స (మ్యూజిక్ థెరపీ) :**

ఇళయరాజా సంగీతాన్ని ఒత్తిడి, ఆందోళన, నలత, తీరని భావోద్వేగాలు ఉన్న వ్యక్తుల చికిత్సకు ఉపయోగిస్తారు. శాస్త్రీయ సంగీత కూర్పులు మానసిక రసాయనాలైన సెరోటోనిన్, ఎండార్ఫిన్ విడుదలకు తోడ్పడతాయి.

**ఉదాహరణ :** ఆయన సంగీతంలో ఉన్న ఇన్‌స్ట్రుమెంటల్ ట్రాక్‌లు మానసిక అలసటను తగ్గించి మనస్సును శాంతింపజేస్తాయి.

**భావోద్వేగ శుద్ధి (ఎమోషనల్ కాథార్సిస్) :**

ఇళయరాజా పాటలు లోతైన భావాలను వ్యక్తీకరించే అవకాశాన్ని ఇస్తాయి. విషాదభరిత గీతాలు మనల్ని మనలోని బాధలను ఎదుర్కొనేలా చేసి, భావోద్వేగ విముక్తిని కలిగిస్తాయి.

**ఉదాహరణలు :** "ఉన్న నేనాచ్చెన్ పాట్టు పడిచ్చెన్", "ఎన్ ఇనియ పోన్ నిలవే" వంటి పాటలు విడాకులు, ప్రేమలో పరాజయం వంటి అనుభవాలను వ్యక్తీకరించేందుకు ఒక మానసిక ఉపశమనంగా పనిచేస్తాయి.

**యోగా, మైండ్‌ఫుల్‌నెస్ పాటల ప్రభావం :**

ఇలయరాజా నిదానంగా సాగే, మెలోడిక్ పాటలు యోగా, ధ్యానానికి ఎంతో అనువుగా ఉంటాయి. ఆయన పాటల రిథమిక్ ప్యాటర్న్లు శ్వాస నియంత్రణకు సహాయపడతాయి.

**ఉదాహరణ :** "సంగతిల్ పాడాత కవితై" అనే పాట మృదువైన లయతో గాఢమైన ధ్యాన స్థితిని కలిగిస్తుంది.

**ఒత్తిడి హార్మోన్ల నియంత్రణ :**

ఆయన పాటలు కార్టిసోల్ (ఒత్తిడి హార్మోన్) స్థాయిని తగ్గించి, పారాసింపతటిక నాడీ వ్యవస్థను ఉత్తేజితం చేస్తాయి.

**ఉదాహరణ :** "కాదలిన్ దీపం ఒంద్రు" పాటను నిద్రకి ముందు వినడం వల్ల మానసిక విశ్రాంతిని, నిద్ర గుణాత్మకతను మెరుగుపరుస్తుందని శ్రోతలు చెబుతారు.

**విశ్వంతో ఏకత్వ భావన :**

ఇళయరాజా సంగీతం వినేప్పుడు చాలా మంది ఒక తేలికపాటి మౌన స్థితిలోకి వెళ్లిపోయిన అనుభూతిని వ్యక్తం చేస్తారు. భారతీయ రాగాలు, పాశ్చాత్య ఆర్కెస్ట్రేషన్ కలిసి ఉన్నతమైన ధ్వని ప్రపంచాన్ని సృష్టిస్తాయి.

**ఉదాహరణ :** ఆయన రాగాల ఆధారిత సింఫోనిక్ కూర్పులు ఆధ్యాత్మిక చైత్యాన్ని కలిగిస్తాయి.

**న్యూరోలాజికల్ సమస్యలపై ప్రభావం :**

ఆల్జీమర్స్, డిమెన్షియా, పార్కిన్సన్స్ లాంటి నర సంబంధిత సమస్యల చికిత్సలో ఆయన పాటలు ఉపయోగపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఉదాహరణ: పాత పాటలు విన్నప్పుడు కొన్ని మతిమరుపు రోగులు తమ జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుంటారని ఉదాహరణలు ఉన్నాయి.

**ప్రత్యేకంగా విశ్లేషించదగిన పాటలు :**

"కన్నే కలైమానే" – మూంద్రం పిరై

ఈ పాట కాపి రాగం ఆధారంగా ఉంది. ఇది భక్తి, విషాదం, కోరికల భావాన్ని వ్యక్తం చేయడంలో ప్రసిద్ధమైన రాగం. పాటలోని మెలోడిక్ నిర్మాణం, నిదానమైన టెంపో పాటలో తాత్వికతను కలిగిస్తుంది. కాపి రాగం ప్రత్యేకంగా భావోద్వేగ ప్రబలతను అనుభూతి పరచడానికి సహాయపడుతుంది.

**"కళ్యాణ తెన్ నిలా" – మౌనం సమ్మదం :**

ఈ పాట దర్బారి కనడ రాగంలో ఉంది. ఇది మెలాంకోలీ, ప్రేమ, ఆకాంక్షల భావాలను వ్యక్తపరిచే శక్తివంతమైన రాగం. గిటార్, వాయిలిన్, ఫ్లూట్ లాంటి వాద్యాల విన్యాసం పాటను మృదువుగా, భావోద్వేగభరితంగా తీర్చిదిద్దుతుంది. దర్బారి కనడ సంగీతిక శక్తి ఈ పాటలో పూర్తిగా వినిపిస్తుంది.

– "చిన్న చిన్న వన్న కుయిల్" మౌన రాగం (1986) ఆనందం, అమాయకత్వం, నాస్టాల్జియా ఫ్లూట్ మెలోడీ, సున్నితమైన పర్కషన్, సరళమైన మెలోడీ బాల్యం లేదా గతానుభవాలను గుర్తు చేసే మృదువైన భావాలు కలుగజేస్తుంది.

– "కాతిరుంథ కంగళ్"వైదేహి కాతిరుందాల్ (1984) కోరిక, దుఃఖం, ఆశ విషాదభరిత స్ట్రింగ్స్, మెలోడియస్ వాయిస్, నిదానమైన టెంపో నిరీక్షణ, ఆశతో కూడిన బాధను వ్యక్తీకరించడానికి అనువైన పాటగా చెప్పబడుతుంది.

– "సుందరి నీయం" మైఖేల్ మదనా కామ రాజన్ (1990) ఉల్లాసం, ప్రేమ, చిలిపితన ఉత్సాహభరితమైన టెంపో, క్రీడాపూరిత ఆర్కెస్ట్రేషన్, సురభిత వాద్య విన్యాసం మనసును ఉల్లాసంగా మార్చే, సరదా ప్రేమను వ్యక్తీకరించే పాటగా భావిస్తారు.


– "రక్కమ్మ కయ్యా తట్టు" తలపతి (1991) శక్తి, పండుగ, తిరుగుబాటు బలమైన పర్కషన్, బ్రాస్ సెక్షన్స్, డైనమిక్ రిథం ఉత్సాహం, సాహసం, తిరుగుబాటు భావాలను అనుభవించే సందర్భాలలో వినబడే పాట.

– "జనని జనని" తాయ్ మూగాంబికై (1982) భక్తి, శాంతి, ఆనందం శాస్త్రీయ రాగం ఆధారిత మెలోడీ, వీణ, ఫ్లూట్ వంటి వాద్య విన్యాసం దేవుని వైపు అనుబంధాన్ని పెంచే ఆధ్యాత్మిక అనుభవాన్ని కలిగించే పాటగా గుర్తింపు.

**పరిశోధన ముగింపు :**

ఇళయరాజా సంగీతం వినోదాన్ని మించి, భావోద్వేగ నియంత్రణ, జ్ఞాపక శక్తి మెరుగుదల, సృజనాత్మకత, ఆధ్యాత్మిక మేల్కొలుపుకు ఉపకరించే శక్తివంతమైన సాధనంగా పని చేస్తుంది. భారతీయ మరియు పాశ్చాత్య సంగీత సంప్రదాయాల సమ్మేళనం ద్వారా ఆయన రూపొందించిన పాటలు సార్వత్రిక భావజాలానికి అనువుగా ఉంటాయి. "కన్నే కలైమానే", "కళ్యాణ తెన్ నిలా" వంటి పాటల విశ్లేషణ ద్వారా మనకు తెలిసేది – సంగీతంలో ఉన్న రాగం, గతి, వాద్య విన్యాసం, సాహిత్యం వంటి అంశాలు కలిసి మనస్సు మీద ఎంతటి ప్రభావాన్ని చూపగలవో స్పష్టమవుతుంది. ఇలయరాజా సంగీతం మానవ అనుభవాన్ని విస్తృతంగా ప్రభావితం చేస్తూ, భవిష్యత్తులో సంగీత–సైకాలజీకి దోహదం చేసే ఆసక్తికరమైన అంశాలను అందిస్తుంది.

**పరిశోధన వ్యాస రచయిత**
**డాక్టర్ విజయ్ సత్య ప్రసాద్ యర్రంశెట్టి**
**విద్యామనోవిజ్ఞాన శాస్త్ర నిపుణుడు, భౌతిక, ఎలక్ట్రానిక్స్ నిపుణుడు, అమలాపురం**



# అన్ని రేషన్ షాపుల్లో సీసీ కెమెరాలు

- సరుకుల పంపిణీలో పారదర్శకత
- ఫిర్యాదులకు క్యూఆర్ కోడ్ స్కాన్..
- ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకోవచ్చు
- పోర్టుల వద్ద చెక్‌పోస్టులతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- కొత్తగా 7 లక్షల దరఖాస్తులు: మంత్రి నాదెండ్ల
- రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ ప్రారంభం



**పిఠాపురం/పిఠాపురం రూరల్, జూన్ 1 (జనస్వరం) :** రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీని పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలూ తీసుకున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. అన్ని రేషన్ డిపోల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి రేషన్ షాపు వద్ద ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఫిర్యాదులు, సలహాలు, సూచనలు పంపవచ్చని తెలిపారు. వీటిని పౌరసరఫరాల శాఖ కమిషనరు నేతృత్వంలోని కేంద్ర కార్యాలయం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీని ఆదివారం ఆయన ప్రారంభించారు. కాకినాడ జిల్లా పిఠాపురం 18వ వార్డులోని రేషన్ షాపులో కార్డుదారులకు మంత్రి నాదెండ్ల సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 29,761 రేషన్ షాపుల ద్వారా 1.44కోట్ల మంది కార్డుదారులు, 4.42 కోట్ల మంది ప్రజలకు సరుకుల పంపిణీని ప్రారంభించామన్నారు. 15.65 లక్షల మంది దివ్యాంగులు, 65 సంవత్సరాల వయసు దాటిన వృద్ధులకు 5వ తేదీలోగా డీలర్లు ఇంటింటికి వెళ్లి సరుకులు అందజేస్తారని చెప్పారు. పోర్టబులిటీ విధానం అమలు కోసం ప్రతి రేషన్ డిపోకు అదనంగా 10శాతం సరుకులు ఇచ్చామన్నారు. కార్డుదారులు ఎక్కడి నుంచైనా తమకు అందుబాటులో ఉన్న రేషన్ షాపు ద్వారా సరుకులు తీసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. రేషన్ షాపుల ద్వారా పంపిణీని అడ్డుకునేందుకు పలువురు కోర్టుల ద్వారా ప్రయత్నం చేశారని, వాటిని ప్రభుత్వం అధిగమిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపామన్నారు. పోర్టుల వద్ద చెక్‌పోస్టులు, నిఘా ఏర్పాటుచేసి బియ్యం అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన కార్డులు, కుటుంబసభ్యుల చేర్పు, తొలగింపులు, చిరునామా మార్పు తదితరాల కోసం 7 లక్షల దరఖాస్తులు వచ్చాయని, 21 రోజుల్లోగా వీటిని పరిష్కరించి కొత్త కార్డులు అందజేస్తామని చెప్పారు. ఎండీయూ వాహనాలు తొలగించి, రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీని పునరుద్ధరించడంతో ప్రభుత్వానికి రూ.385 కోట్లు ఆదా అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎసఎన్ వర్మ, పెండెం దొరబాబు, పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, ఆ శాఖ కమిషనర్ సౌరభ్‌గౌర్, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**సుపరిపాలనకు ఏడాది.. 4న రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు..**

సుపరిపాలనకు ఏడాది, రాష్ట్రానికి పట్టిన పీడ విరగడై ఏడాది పేరుతో ఈనెల 4న జనసేన శ్రేణులంతా సంక్రాంతి, దీపావళి పండుగలు ఒకే రోజున చేయాలని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. పిఠాపురం మండలం కుమారపురంలో జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ 4న ఉదయం రంగవల్లుల పోటీలు, సాయంత్రం బాణసంచా కాల్చి ఆ చిత్రాలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు.

## రేషన్ షాపుల వద్దే సరుకులు పంపిణీ చేసేలా చర్యలు

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్




**దెందులూరు, జూన్ 1 (జనస్వరం) :** ప్రజలకు మరింత సౌకర్యంగా, పారదర్శకంగా రేషన్ సరుకులు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఎండీయూ వాహనాలను రద్దుచేసి గతంలో మాదిరిగా రేషన్ షాపులు వద్దే లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులు వద్ద పూర్తిస్థాయిలో సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో దెందులూరు నియోజకవర్గంలోని పెదపాడు మండలం కలపర్రు గ్రామం, పెదవేగి మండలంలోని దుగ్గిరాల గ్రామం, దెందులూరు మండలంలోని కొవ్వలి, సోమవరప్పాడు సహా ఏలూరు రూరల్ మండలాల్లోనీ పలు రేషన్ షాపుల వద్ద జరిగిన రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు రేషన్ సరుకులను అందించారు. అదేవిధంగా దివ్యాంగులు, వృద్ధులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులను తీసుకువెళ్లి ఆయన స్వయంగా అందజేశారు. అనంతరం సోమవార పాడు గ్రామంలోని ఆర్టీసీ కాలనీలో నూతనంగా నిర్మించేపట్టిన ఓవర్హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "గత వైసీపీ ప్రభుత్వం అవగాహన రాయిత్య పాలనతో ఏర్పాటు చేసిన ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ విధానంలో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు మెరుగైన సౌకర్యవంతంగా పూర్తి పారదర్శకతతో రేషన్ సరుకులను అందించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం తిరిగి రేషన్ షాపుల వద్ద రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని జూన్ 1వ తేదీ నుంచి ప్రారంభించడం జరిగిందని, తద్వారా పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ సరుకుల పంపిణీ మరింత సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రేషన్ డీలర్లు సైతం సరుకుల కోసం వచ్చిన లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సాంకేతిక కారణాలను సాకులుగా చూపి వారిని ఇబ్బంది పెట్టకుండా ఉండేలాగా తగిన చర్యలను చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల తహసిల్దార్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట వైసీపీలో బాహాబాహీ

### దళిత నేతపై నియోజకవర్గ ఇన్‌చార్జి అనుయాయుల దాడి



**విజయవాడ, జూన్ 1 (జనస్వరం) :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వైసీపీలో విభేదాలు రచ్చకెక్కాయి. పార్టీ కార్యాలయంలోనే శ్రేణులు బాహాబాహీకి దిగాయి. వైసీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు, దళిత నేత, జగ్గయ్యపేట పట్టణ ఇన్‌చార్జి మనోహర్ అనుచరుడైన వినోద్‌పై నియోజకవర్గ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావు అనుయాయులు దాడిచేశారు. వైసీపీ తలపెట్టిన 'వెన్నుపోటు' కార్యక్రమానికి సన్నాహకంగా ఆదివారం రాత్రి సమావేశం జరిగింది. దీనికి మనోహర్ ఆలస్యంగా వచ్చారు. అప్పటికే తన్నీరు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. తనను పార్టీ వాట్సాప్ గ్రూప్‌లో నుంచి ఎందుకు తొలగించావంటూ మనోహర్.. తన్నీరు అనుచరుడు రవిని నిలదీశారు. ఈ సమయంలో మనోహర్ పక్కనే ఉన్న వినోద్‌పై తన్నీరు అనుచరులు దాడికి దిగారు. ఆపై రెండు వర్గాలు చాలాసేపు కొట్టుకున్నాయి. అనంతరం వ్యవహారం పోలీసు స్టేషన్‌దాకా వెళ్లింది.

## సేవలు సమాధి చేయడమే విజనా

### వలంటీర్లను రోడ్డున పడేశారు : జగన్



**అమరావతి, జూన్ 1 (జనస్వరం) :** రేషన్ వాహనాలు, వలంటీర్ల వ్యవహారంపై వైసీపీ అధినేత జగన్ ఎక్స్‌లో స్పందించారు. రేషన్ వాహనాలను నిలిపి వేయడంతో విమర్శలు గుప్పించారు. 'ప్రజల ఇంటికే అందుతున్న సేవలపై మీకు ఎందుకు కక్ష? మళ్లీ ప్రజలకు రేషన్ కష్టాలు ఎందుకు తెస్తున్నారు? ప్రభుత్వ సేవల డోర్ డెలివరీ విధానాన్ని సమాధి చేయడం విజన్ అవుతుందా? రేషన్ డోర్ డెలివరీని రద్దు చేయడం, పేదలను దోపిడీ చేయడానికి మళ్లీ ద్వారాలు తెరిచినట్లు కాదా? 9,260 రేషన్ వాహనాలపై ఆధారపడ్డ దాదాపు 20వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కుటుంబాలను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసం?' అని పేర్కొన్నారు. వలంటీర్లను మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నెలకు రూ.10 వేలు ఇస్తామంటూ వలంటీర్లను మీవైపు తిప్పుకొని ఎన్నికల్లో వాడుకొని, అధికారంలోకి వచ్చాక పచ్చి అబద్ధాలు ఆడుతూ వారిని రోడ్డుమీద నిలబెట్టారు. వలంటీర్లుగా పనిచేస్తున్న 2.6 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారు.' అని జగన్ ఎక్స్‌లో పేర్కొన్నారు..

## లిక్కర్ స్కాంలో సూత్రధారి తాడేపల్లి బిగ్‌బాస్

### దర్యాప్తులో ఆధారాలన్నీ జగన్ వైపే: పట్టాభిరాం



**కడప మారుతీనగర్, జూన్ 1 (జనస్వరం) :** ఏపీ లిక్కర్ స్కాంలో ప్రధాన సూత్రధారి తాడేపల్లి బిగ్‌బాస్ అని.. దర్యాప్తులో అన్ని వేళ్లూ ఆయన వైపే చూపుతున్నాయని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న దర్యాప్తులో పలు విషయాలు బయటపడుతున్నాయని, మాజీ సీఎం జగన్‌కు కళ్లు, చెవులుగా వ్యవహరిస్తున్న కీలక వ్యక్తులు ఆధారాలతో సహా దొరికిపోయారని అన్నారు. మహానాడు జరిగిన ప్రదేశాన్ని ఆదివారం ఆయన సందర్శించి అక్కడున్న వ్యర్థాలను కార్పొరేషన్ సిబ్బందితో శుభ్రం చేయించే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ లిక్కర్ స్కాంలో దొరికిన జగన్ అనుయాయులు బిగ్‌బాస్ పేరు చెప్పేందుకు భయపడుతున్నారని అన్నారు. త్వరలోనే ఆధారాలతో సహా సిట్ దర్యాప్తు బృందం తాడేపల్లి ప్యాలెసకు చేరుకోనుందని చెప్పారు. బిగ్‌బాసను పట్టుకునేందుకు పోలీసులు తాడేపల్లి గోడలు దూకరని, చట్టవ్యతిరేకంగా, అప్రజాస్వామికంగా వ్యవహరించరని అన్నారు. జగన్ అర్ధరాత్రి ధైర్యంగా నిద్రపోవచ్చని చెప్పారు. దర్యాప్తు చట్టప్రకారం జరుగుతుందని తెలిపారు. కాగా.. కడపలో నిర్వహించిన టీడీపీ మహానాడు కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమైందని.. అది చూసి వైపీపీ నేతలకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయిందని పట్టాభి వ్యాఖ్యానించారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా, మంత్రి లోకేశ్‌పైనా విషప్రచారం చేస్తున్నారన్నారు. కడపలో నిర్వహించిన మహానాడు ప్రదేశంలో ఎటువంటి చెత్త చెదారం లేకుండా శుభ్రం చేయాలని సీఎం, మంత్రి లోకేశ్ చెప్పడంతో ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తున్నామన్నారు.

## వెన్నుపోటు దినం కాదు.. వైసీపీకి తద్దినం..

### మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి



**కొండపి, జూన్ 1 (జనస్వరం) :** 'వైసీపీ సిగ్గులేకుండా వెన్నుపోటు దినం నిర్వహిస్తుందట. ప్రజలు ఆ పార్టీకి పాడెకట్టినరోజు కనుక వైసీపీ తద్దినం చేసుకోవడం మంచిది' అని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఎద్దేవా చేశారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం కె.ఉప్పలపాడులో రేషన్ దుకాణాన్ని మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'నువ్వు, నీ పార్టీ వల్ల ఉపయోగంలేదని ప్రజ లు 11 స్థానాలకు కుందించారు. ఇప్పుడు ఆ పదకొండు కూడా ఎందుకు ఇచ్చామా..? అని బాధపడుతున్నారు' అని మాజీ సీఎం జగన్‌ను ఉద్దేశించి స్వామి వ్యాఖ్యానించారు. 'ప్రజల ఆస్తి పత్రాలపై నీ బొమ్మలు వేసుకుని.. అందరికీ అమ్మఒడి అని ఒక్కరికే ఇచ్చి.. పెంచిన పింఛన్ డబ్బులు విడతల వారీగా ఇవ్వడం వల్ల నీ పార్టీకి ప్రజలు తద్దినం పెట్టారు. కనుక వైసీపీ నాయకులు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ఈ నెల 4న పిండ ప్రదానం చేసుకుని, పార్టీని మూసివేసుకోవడం మంచిది' అని ఘాటుగా విమర్శించారు. పొగాకు రైతుల కోసం వస్తున్నానని చెప్పి.. ఆ తర్వాత వాతావరణం బాగాలేదని వాయిదా వేసుకోవడం జగన్‌కే చెల్లిందన్నారు. తన ప్రభుత్వంలో చేసిన నిర్వాకానికి రైతులు తిరగబడి తగిన బుద్ధి చెబుతారనే భయంతోనే వాయిదా వేసుకున్నారని విమర్శించారు.

## రీవ్యాలిడేషన్‌పై దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయ్

### లోకేశ్, జగన్ మధ్య వాదనలపై షర్మిల ఎద్దేవా



**అమరావతి, జూన్ 1 (జనస్వరం) :** పదో తరగతి ఫలితాల రీవ్యాలిడేషన్‌పై ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మధ్య వాదనలు చూస్తుంటే.. దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉన్నాయని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. ఆదివారం ఆమె ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు. 'వైసీపీ హయాంలో ఏటా రీకౌంటింగ్‌లో ఫెయిలైన విద్యార్థుల్లో 20 శాతం మంది తిరిగి అధిక మార్కులతో పాసయ్యారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో 30 వేల మందిలో 11 వేల మందికి తిరిగి ఫస్ట్ క్లాస్ మార్కులు వచ్చాయంటే, పేపర్ల మూల్యాంకనంలో చిత్తశుద్ధి ఎంతుందో అర్థమవుతోంది. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టించారనడానికి ఇంతకంటే నిదర్శనం ఇంకేంకావాలి. వాస్తవానికి ఫెయిలైంది విద్యార్థులు కాదు ..పేపర్లు దిద్దలేని నాటి వైసీపీ ఫెయిలైంది. ఇప్పుడు పూర్తిగా కూటమి ప్రభుత్వం ఫెయిలైంది. విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ఫెయిలైనట్లే. దీనిపై వెంటనే విచారణ చేయండి. పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికీ ఉచితంగా వెరిఫికేషన్ చేయండి' అని పేర్కొన్నారు.

## బౌద్ధ ఆరామం తొట్లకొండ పై యోగా

### పాల్గొన్న మయన్మార్, కాంబోడియా బౌద్ధ గురువులు



**విశాఖపట్నం, జూన్ 1 (జనస్వరం) :** 'యోగాంధ్ర' మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం విశాఖపట్నం పరిధిలోని బౌద్ధ ఆరామం తొట్లకొండపై యోగాసనాలు వేశారు. ఉదయం 6.30 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్‌తోపాటు విదేశాలకు చెందిన బౌద్ధ గురువులు రాజదమ్మ(మయన్మార్), బర్మరే(కాంబోడియా) పాల్గొన్నారు. అదేవిధంగా విశాఖకు చెందిన బౌద్ధ సంఘం సభ్యులు ధర్మచారితోపాటు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, భీమిలి ఆర్డీవో సంగీత మాధుర్, నేవీ అధికారులు, బ్రహ్మకుమారి సంస్థ సభ్యులు, యోగా సంఘం ప్రతినిధులు, రాష్ట్ర పర్యాటక, ఆయుష్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్షలకు హాల్ టికెట్లపై తేదీలే ప్రామాణికం

### ఎంపిక సమయంలో ఈడబ్ల్యూఎస్ వర్తింపు: కన్వీనర్

అమరావతి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ పరీక్షల తేదీల విషయంలో అభ్యర్థులకు జారీచేసిన హాల్ టికెట్లు మాత్రమే ప్రమాణికమని డీఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి స్పష్టంచేశారు. పరీక్షల తేదీలపై వివిధ మాధ్యమాల్లో ప్రచారమవుతున్న టైమ్‌టేబుళ్లు తాము జారీ చేయలేదని, హాల్‌టికెట్లపై పేర్కొన్న తేదీల ఆధారంగా మాత్రమే అభ్యర్థులు పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. ఈ మేరకు డీఎస్సీలో పలు సందేహాలకు ఆదివారం ఆయన స్పష్టత ఇచ్చారు. ఈడబ్ల్యూఎస్ కోటా అభ్యర్థులకు హాల్‌టికెట్లలో ఓసీ అని మాత్రమే ఉంటుందని, ఎంపిక సమయంలో కోటా వర్తిస్తుందని వివరించారు. టీజీటీ, పీజీటీ నాన్ లాంగ్వేజ్ పోస్టులు, ప్రిన్సిపాల్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంగ్లీష్ ప్రొఫిషియన్సీ పరీక్ష ఉంటుందని, సాంకేతిక కారణాల వల్ల మొదట జారీచేసిన హాల్ టికెట్లలో అది చూపించలేదని, సవరించిన హాల్ టికెట్ల జారీచేశామని పేర్కొన్నారు. ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నవారికి వీలైనంత వరకు ఒకే జిల్లాలో పరీక్షా కేంద్రాలు కేటాయించామని తెలిపారు. పీఈటీ, పీఈటీ-వీహెచ్/హెచ్‌హెచ్(దృష్టిలోపం, శ్రవణ లోపం) పోస్టులకు ఒకే సిలబస్ ఉన్నందున పరీక్షలు కూడా ఒకేరోజు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## గ్రంథాలయాలు విద్యార్థుల జ్ఞానానికి ప్రవేశద్వారమే

### లోకమాన్య తిలక్ జీవితంపై అవగాహన



**పెదపాడు, జూన్ 1 (జనస్వరం) :** పెదపాడు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా కొనసాగుతోంది. శిబిరంలో ఆదివారం రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న కుమారి నీలాద్రి నాగపావని, విద్యార్థులకు ప్రముఖ జాతీయవాది లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జీవితం గురించి వివరంగా వివరణ ఇచ్చారు. తిలక్ 1856 జూలై 23న జన్మించి 1920 ఆగస్టు 1న పరులైనట్టు పేర్కొన్నారు. ఆయన భారత జాతీయోద్యమానికి ముప్పతి ఇచ్చిన గొప్ప నాయకుడని, సామాన్య ప్రజలను ఉద్యమంలో చురుకుగా పాల్గొనేట్లు చేసిన నాయకులలో అతడిదే ప్రత్యేక స్థానం అని వివరించారు. బ్రిటిష్ పాలనలో తిలక్ ఉద్యమానికి మూలకారకుడిగా భావించబడ్డారని, ఆయనకు 'లోకమాన్య' అనే గౌరవ బిరుదు వచ్చిందని తెలిపారు. లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్‌లతో కలసి ఆయనను దేశానికి మార్గదర్శకుడిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 'గుణవంతుని సలహాలు' అనే పుస్తకం ఆధారంగా విద్యార్థులచే కథల చదివింపజేసిన అనంతరం పుస్తక సమీక్షలు, చర్చలు నిర్వహించారు. నృత్యశిక్షణ భాగంగా బాలబాలికలకు డాన్స్ కూడా నేర్పించి, వారి ప్రతిభను ప్రోత్సహించారు. గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. గ్రంథాలయాల ద్వారానే విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి బలమైన పునాది వేయవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.

## గుంటపల్లిలో చౌకధరల దుకాణాల పునఃప్రారంభం



**పాయకరావుపేట, జూన్ 1 (జనస్వరం) :** మండలంలోని గుంటపల్లి గ్రామంలో ఆదివారం నుంచి రాష్ట్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాలను పునఃప్రారంభించిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ గెడ్డం బుజ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం. సామాన్యులపై భారం తగ్గించేలా చౌకధరల దుకాణాలు తిరిగి ప్రారంభమవుతున్నాయి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటపల్లి గ్రామ సర్పంచ్ గెడ్డం కన్నబాబు, గెడ్డం సూజత, వైస్ ప్రెసిడెంట్ కరెడ్ల దొరబాబు, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గా రావు, పలియాల లచ్చబాబు, కె. శ్రీను, యస్. సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రేషన్ పంపిణీ అందరికీ చేరేలా డీలర్లు చర్యలు తీసుకోవాలి

- కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, జూన్ 1 (జనస్వరం) :** పేదలు కొరకు ప్రవేశపెట్టిన చౌక దుకాణాలు ద్వారా ఆయా డీలర్లు అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఆదివారం కోవూరు మందబైలు సెంటర్ వద్ద ఉన్న ఖుద్దూస్ చౌక దుకాణం నుండి నిత్యవసర సరుకులను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. జూన్ 1 నుండి ప్రభుత్వం అమలు చేసిన కొత్త విధానం ద్వారా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేతులు మీదుగా కోవూరు నియోజకవర్గంలో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నిర్మలనంద బాబా, సివిల్ సప్లై డిటి, డీలర్లు పామంజి శ్రీనివాసులు, కోవూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, మండల డీలర్లు, స్థానిక టీడీపీ నాయకులు ఇంతా మల్లారెడ్డి, టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, టీడీపీ అధ్యక్షులు కొల్ల సుధాకర్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు అల్తాఫ్, తిరువూరు అశోక్ రెడ్డి,జెట్టి గోపిరెడ్డి, బాల రవి మాజీ, ఎంపీపీ వెంకటరమణమ్మ, గాదిరాజు అశోక్, జమీర్,జహంగీర్, ముసలి సుధాకర్, కరేటి శ్రీనివాసులు స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.